విలేకరులు కావలెను

భారత్ రిపోర్టర్ (BHARATH REPORTER) తెలుగు దినపత్రిక RNI.APTEL/16364/2023

తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న భారత్ రిపోర్టర్ తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ, మండలాల విలేకరులు కావలెను.తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికీ, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి:
7668886666



Postal Licenced No: HDP/010/2024-2026

# భారత్ రిపోర్టర్

RNI.APTEL/2023/88573 తెలుగు దినపత్రిక

BHARATH REPORTER

BHARAT REPORTER RNI.APTEL/2023/88573 TELUGU DAILY NEWS PAPER

అనంతపురం - సంపుటి : 01 సంచిక : 268 ఎడిటర్.. కొట్లపల్లి ఫాజియా పేజిలు : 08, వెల . రూ. 2/- గురువారం - 15 - మే - 2025


## మహారాష్ట్ర-తెలంగాణ సరిహద్దుల్లో పులి భయం..
## నాలుగు రోజుల్లో ఐదుగురిని చంపిన పెద్దపులి



- మహారాష్ట్రలో ఐదుగురిని చంపిన పులి
- మహారాష్ట్ర-తెలంగాణ సరిహద్దులో పులి దాడులతో తీవ్ర భయాందోళన
- తెలంగాణలోని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రజల్లోనూ ఆందోళన
- తునికాకు సేకరణపై ప్రభావిత ప్రాంతాల్లో తాత్కాలిక నిషేధం


## భూమికి అదే డెడ్ లైన్...
## జపాన్ పరిశోధకుల అధ్యయనం



- మరో 100 కోట్ల సంవత్సరాల్లో భూమిపై ఆక్సిజన్ మాయం
- జీవరాశి మనుగడ అసాధ్యం
- వయసు పైబడే కొద్దీ క్రమంగా మరింత వేడిగా మారనున్న సూర్యుడు

న్యూఢిల్లీ : భూగోళం భవిష్యత్తుపై జపాన్‌లోని టోహో విశ్వవిద్యాలయ పరి శోధ కులు ఆందోళ నకరమైన విషయాలను వెల్లడి ంచారు. సుమారు ఒక బిలియన్ మిగతా.. 2లో

## టర్కీ, చైనా మీడియా సంస్థల
## సోషల్ మీడియా అకౌంట్లను బ్లాక్ చేసిన భారత్



- ఆపరేషన్ సిందూర్ పై అసత్య ప్రచారం
- తీవ్రంగా స్పందించిన భారత్
- టీఆర్టీ వరల్డ్, గ్లోబల్ టైమ్స్ ఎక్స్ ఖాతాలకు చెక్

న్యూఢిల్లీ : భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' అనంతరం తప్పుడు సమా చారాన్ని ప్రచారం చేసిందన్న ఆరోపణలపై టర్కీ ప్రభుత్వ ఆధ్వర్యంలోని మిగతా.. 2లో

## ఈ నెల 25న ప్రధాని మోదీ కీలక సమావేశం .. ఢిల్లీకి చంద్రబాబు, పవన్



- ప్రధాని మోదీ అధ్యక్షతన ఈ నెల 24 ఎన్డీఏ కీలక భేటీ
- ఆపరేషన్ సిందూర్, తదనంతర పరిణామాలపై చర్చించే అవకాశం
- ఆపరేషన్ వివరాలను నేతలకు వెల్లడించనున్న ప్రధాని మోదీ

ఆపరేషన్ సిందూర్‌తో దాయాదికి చుక్కలు చూపించిన తర్వాత ఎన్డీఏ కీలక భేటీ కానుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఈ నెల 25న సమావేశం జరగనుంది.

## గవర్నర్ తో మంత్రి పొంగులేటి భేటీ..
## ఆ రెండు కీలక కార్యక్రమాలు గవర్నర్ దృష్టికి



- గిరిజన నియోజకవర్గాల్లో అదనంగా 500-700 ఇళ్లను మంజూరు
- ఇందిరమ్మ ఇళ్ల పథకం, భూభారతి చట్టం అమలును గవర్నర్ కు వివరించారు.
- భూ భారతి చట్టాన్ని గత 17వ తేదీ నుంచి రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో పైలట్ ప్రాజెక్టు కింద అమలు
- రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను రాజ్ భవన్ లో మంత్రి పొంగులేటి మర్యాదపూర్వకంగా భేటీ

హైదరాబాద్ : : ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఈ ఏడాది ప్రతినియోజకవర్గానికి 3500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు వివరించారు. మిగతా.. 2లో

# ఆదాయం లేకపోయినా
# అప్పులకు వడ్డీలు చెల్లిస్తున్నాం..

### ఇదిరమ్మ ఇండ్లు నిర్మించి ఇచ్చేందుకు ప్రభుత్వం రూ.22,500 కోట్లు

- అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తున్నాం
- రూ.9 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించామని మల్లు భట్టి విక్రమార్క
- వ్యవసాయం, ఉచిత విద్యుత్ కోసం ప్రభుత్వం ఏటా రూ.12,500 కోట్లు ఖర్చు చేస్తుంది
- ఈనెల 18న నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేటలో సీఎం రేవంత్ రెడ్డి ఆ పథకాన్ని ప్రారంభించబోతున్నారు
- ఫేక్ ప్రచారాలను ఎవరూ నమ్మొద్దని యువతకు విజ్ఞప్తి



హైదరాబాద్ : రాష్ట్రంలో ఆశించిన స్థాయిలో ఆదాయం లేకపోయినా.. అప్పులకు మాత్రం క్రమం తప్పకుండా వడ్డీలు చెల్లిస్తూనే ఉన్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇవాళ ఆయన మధిర నియోజకవర్గం ఎర్రుపాలెంలో మీడియాతో మాట్లాడారు. మిగతా.. 2లో

## కల్నల్ సోఫియా ఖురేషీపై బీజేపీ మంత్రి వ్యాఖ్యలు... షర్మిల ఫైర్



- ఆపరేషన్ సిందూర్ తో ఎంతో ఫేమస్ అయిన కల్నల్ సోఫియా ఖురేషీ
- సోఫియా ఖురేషీపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన మధ్యప్రదేశ్ మంత్రి కున్వర్ విజయ్ షా
- ఇవి ఆయన నోరు జారిన మాటలు కావన్న షర్మిల
- బీజేపీ మనస్తత్వంలో పేరుకుపోయిన కుళ్లుకు నిదర్శనమని విమర్శలు

అమరావతి : ఆపరేషన్ సిందూర్ లో ఎంతో కీలకంగా వ్యవహరించిన కల్నల్ సోఫియా ఖురేషీని ఉద్దేశించి మధ్యప్రదేశ్ మంత్రి, బీజేపీ నేత కున్వర్ విజయ్ షా చేసిన మిగతా.. 2లో

## విలీనం కాకపోతే మీ పార్టీని రద్దుచేసుకుంటారా?..
## బీజేపీకి అద్దంకి దయాకర్ సవాల్

హైదరాబాద్ : కాంగ్రెస్ బీఆర్ఎస్ మధ్య డీల్ కుదిరిందని త్వరలోనే రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్పు ఉండబోతున్నదని బీజేపీ నేత ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కౌంటర్ ఇచ్చారు. బీజేపీకి కాంగ్రెస్ పార్టీపై విషయం చిమ్మడం తప్ప మరో పని లేదని ఎటాక్ చేశారు. ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ చెప్పినట్లు జూన్ 2 లేదా డిసెంబర్ లో బీఆర్ఎస్ లో కాంగ్రెస్ విలీనం కాకపోవడం రాష్ట్రంలో మీ పార్టీని రద్దు చేసుకుంటారా? అని అద్దంకి దయాకర్ సవాల్ విసిరారు. బీజేపీ మాటలు విని పక్క రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కూడా అబద్ధాలు నిజం అని నమ్మే పరిస్థితికి వచ్చారన్నారు. కాంగ్రెస్ ను ఎదుర్కొలేకనే ఈ రకమైన ప్రచారాన్ని బీజేపీ చేస్తోందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ డీఎన్ఏ ఒకటేనని ఈ రెండు పార్టీలు ఒక్కటేనని మిగతా.. 2లో



## నూతన సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్...
## శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ



న్యూఢిల్లీ : భారతదేశ నూతన ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ (బీఆర్ గవాయ్) ప్రమాణ స్వీకారం చేశారు. ఈ నియామకంతో దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 52వ చీఫ్ జస్టిస్ గా బాధ్యతలు చేపట్టారు. జస్టిస్ గవాయ్ ఈ పదవిని అలంకరించిన తొలి బౌద్ధ మతస్థుడు కావడం, అలాగే షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) నుంచి ఈ స్థాయికి చేరిన రెండో వ్యక్తి కావడం విశేషం. నిబంధనల ప్రకారం, రాష్ట్రపతి భవన్‌లో జరిగిన మిగతా.. 2లో

# వ్యవసాయ రంగంలో
# ఏపీ నంబర్ వన్?

- పరిశ్రమలు వస్తే ఉపాధి పెరుగుతుంది
- నిత్య విద్యార్థిలా ఎల్లప్పుడు కొత్త విషయాలు నేర్చుకుంటా
- సాంకేతిక యుగంలో సమర్థత అవసరం
- ప్రతి కుటుంబం నుంచి పారిశ్రామికవేత్త రావాలి
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

2లో




అమరావతి : : వ్యవసాయ రంగంలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఏపీ ఉందని, పరిశ్రమలు కూడా వస్తే రాష్ట్రానికి ఆదాయం సమకూరి ఉపాధి పెరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. విజయవాడలోని పశు సంవర్థకక శాఖ టెక్ ఏఐ2.0 కాంక్లేవ్ లో ఆయన పాల్గొన్నారు.

## రూ. 22వేల కోట్లతో అనంతపురం జిల్లాలో రెన్యూ ఎనర్జీ కాంప్లెక్స్



- దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టుకు 16న మంత్రి లోకేశ్ శంకుస్థాపన
- ప్రజాప్రభుత్వంలో పెద్దఎత్తున తరలివస్తున్న పునరుత్పాదక ఇంధన పరిశ్రమలు
- ఆరేళ్ల తర్వాత రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన రెన్యూ పవర్

అమరావతి : రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ తో పెద్దఎత్తున పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు ఏపీకి క్యూకడు తున్నాయి. ఇందులో భాగంగా అనంతపురం జిల్లా మిగతా.. 2లో

## ఏపీ అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు నయా ప్లాన్..!
## రూ.3,500 కోట్లతో నౌకా నిర్మాణ కేంద్రం



అమరావతి : సుదీర్ఘ సముద్ర తీరం ద్వారా రాష్ట్రంలో పోర్ట్ ఆధారిత ఎకానమీని సాధించేందుకు ప్రణాళికతో పనిచేస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. రాష్ట్రానికి ఉన్న 973.70 కిలోమీటర్ల సముద్ర తీరాన్ని పూర్తి స్థాయిలో ఉపయోగించుకుని మారిటైం ప్రాజెక్టులు నెలకొల్పే ప్రణాళికలను ప్రారంభించింది. మిగతా.. 2లో

## మావోయిస్టుల ఎన్కౌంటర్..
## శాంతి చర్చలపై కేంద్రకమిటీ సంచలన లేఖ

హైదరాబాద్ : మావో యిస్టుల ఏరివేతే లక్ష్యంగా ఇటీ వల తెలం గాణ - ఛత్తీస్ గఢ్ సరి హద్దు లోని కర్రెగుట్టల్లో బీఎస్ ఎఫ్ బలగాలు ఆపరేషన్ కగార్ ను నిర్వ హించాయి. ఈ ఆపరేంష న్లో అనేకమంది మిగతా.. 2లో



Postal Licenced No: HDP/010/2024-2026
భారత్
RNI.APTEL/2023/88573
BHARATH REPORTER

## మహారాష్ట్ర-తెలంగాణ సరిహద్దుల్లో పులి భయం..
# నాలుగు రోజుల్లో ఐదుగురిని చంపిన పెద్దపులి

హైదరాబాద్ : మహారాష్ట్ర-తెలంగాణ సరిహద్దు ప్రాంతాలు పులి భయంతో వణికిపోతున్నాయి. ఓ పెద్ద పులి మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లాలో కేవలం నాలుగు రోజుల వ్యవధిలో ఐదుగురిని బలితీసుకోవడంతో తీవ్ర కలకలం రేగింది. ఈ జిల్లా తెలంగాణలోని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాకు ఆనుకుని ఉండటంతో, ఆ పులి తమ ప్రాంతంలోని అడవుల్లోకి ప్రవేశిస్తుందేమోనని అక్కడి ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. సోమవారం నాడు మూల్ తాలూకాలోని బదురానా గ్రామానికి చెందిన భూమికా బెండేర్ (28) అనే మహిళ పులి దాడిలో మరణించడం ఈ భయాలను మరింత తీవ్రతరం చేసింది. తన భర్త, కుటుంబ సభ్యులతో కలిసి అటవీ ఫలసాయమైన తునికాకు సేకరణకు వెళ్లినప్పుడు ఈ ఘోరం జరిగింది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం, వారు ఆకు సేకరిస్తుండగా పులి అకస్మాత్తుగా దాడి చేసింది. తప్పించుకునేందుకు ప్రయత్నించినప్పటికీ, భూమికా పులి పంజాకు చిక్కి ప్రాణాలు కోల్పోయింది. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు ఘటనా స్థలాన్ని పరిశీలించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మూల్ పట్టణానికి తరలించారు. ఈ పులి సాగిస్తున్న మారణకాండ మే 10వ తేదీన ప్రారంభమైంది. మెండమాలా గ్రామానికి చెందిన కాంత చౌదరి (65), శుభాంగి చౌదరి (28), రేఖాషిండే (51) అనే ముగ్గురు కూలీలు తునికాకు సేకరణకు వెళ్లి, చర్గావ్ అటవీ ప్రాంతంలోని ఓ చెరువు సమీపంలో విగతజీవులుగా కన్పించారు. ఆ మరుసటి రోజే, నాగోడా గ్రామానికి చెందిన విమలా షిండే (64) మరో దాడిలో పులికి బలయ్యారు. ఈ వరుస ఘటనలతో చంద్రపూర్, బల్లార్షా జిల్లాలతో పాటు తెలంగాణలోని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాసులు కూడా తీవ్ర భయాందోళన చెందుతున్నారు.

అటవీశాఖ చర్యలు :- ఈ దాడుల నేపథ్యంలో మహారాష్ట్ర అటవీశాఖ అధికారులు ప్రభావిత ప్రాంతాల్లో తునికాకు సేకరణను తాత్కాలికంగా నిషేధించారు. ప్రజల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం అవసరమని భావించినప్పటికీ, ఇది అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవించే గిరిజనుల సీజనల్ ఆదాయంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పులిని గుర్తించి, బంధించే వరకు అటవీ ప్రాంతాల్లోకి వెళ్లవద్దని అధి కారులు స్థానికులకు విజ్ఞప్తి చేశారు. పులి జాడ కనిపెట్టేందుకు అదనపు సిబ్బందిని మోహరించి, గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. ఆవాసం కోల్పోవడం లేదా గాయపడటం వల్ల పులి ఈ విధంగా దూకుడుగా ప్రవర్తిస్తుండవచ్చని వన్యప్రాణి నిపుణులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఈ దాడుల ఘటన అటవీ సరిహద్దు గ్రామాల్లో మానవ-వన్యప్రాణి సంఘర్షణ సమస్యను మరోసారి తెరపైకి తెచ్చింది. అటవీ ఉత్పత్తులపై ఆధారపడే గిరిజన కార్మికులకు మెరుగైన రక్షణ కల్పించాలని, పర్యవేక్షణను పటిష్టం చేయాలని, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను ఏర్పాటు చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## భూమికి అదే డెడ్ లైన్...
# జపాన్ పరిశోధకుల అధ్యయనం

మొదటి పేజి తరువాయి

(వంద కోట్ల) సంవత్స రాల తరువాత భూమిపై ప్రాణవాయువు అదృశ్యమవుతుందని, తద్వారా ప్రస్తుతం ఉన్న జీవరాశి మనుగడ అసాధ్యంగా మారుతుందని తమ అధ్యయనంలో తేల్చారు. నాసా కు చెందిన గ్రహ నమూనాలను ఉపయోగించి చేసిన ఈ పరిశోధన వివరాలు ప్రఖ్యాత సైంటిఫిక్ జర్నల్ 'నేచర్ జియోసైన్స్' లో 'ది ఫ్యూచర్ లైఫ్‌స్పాన్ ఆఫ్ ఎర్త్స్ ఆక్సిజనేటెడ్ అట్మాస్ఫియర్' (భూమి ఆక్సిజన్ సహిత వాతావరణ భవిష్య జీవితకాలం) పేరుతో ప్రచురితమయ్యాయి. టోక్యోలోని టోహో విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న కజుమి ఒజాకి నేతృత్వంలోని శాస్త్రవేత్తల బృందం, సూర్యుడి వయసు పెరిగే కొద్దీ భూ వాతావరణంలో సంభవించే మార్పులను అంచనా వేయడానికి సుమారు 400,000 అనుకరణలు (సిమ్యులేషన్లు) నిర్వహించింది. ఈ విశ్లేషణ ద్వారా భూమిపై ఆక్సిజన్ స్థాయిలు గణనీయంగా పడిపోయే సమయం గురించి ఒక అంచనాకు వచ్చారు.

ఆక్సిజన్ క్షీణతకు కారణాలు:

ఈ అధ్యయనం ప్రకారం, సూర్యుడు వయసు పైబడే కొద్దీ క్రమంగా మరింత వేడిగా, ప్రకాశవంతంగా మారతాడు. ఈ సౌర వికిరణం పెరుగుదల భూమి వాతావరణంపై తీవ్ర ప్రభావం చూపుతుంది, ఇది పలు మార్పులకు దారితీస్తుంది:నీరు ఆవిరైపోవడం: పెరిగిన ఉష్ణోగ్రతల కారణంగా భూమిపై ఉన్న జలాశయాల నుండి నీరు వేగంగా ఆవిరై, వాతావరణంలో నీటి ఆవిరి స్థాయిలు పెరుగుతాయి. ఉష్ణోగ్రతల పెరుగుదల: భూ ఉపరితల ఉష్ణోగ్రతలు పెరిగి, జీవరాశి మనుగడకు ప్రతికూల పరిస్థితులు ఏర్పడతాయి. కార్బన్ చక్రానికి అంతరాయం: అధిక వేడి కార్బన్ చక్రాన్ని బలహీనపరుస్తుంది. వాతావరణంలోని కార్బన్ డయాక్సైడ్ ను నియంత్రించడంలో ఈ చక్రం కీలక పాత్ర పోషిస్తుంది. మొక్కలు నశించడం: కార్బన్ చక్రం దెబ్బతినడంతో, కిరణజన్య సంయోగక్రియ ద్వారా ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేసే మొక్కలు నశించిపోతాయి, ఫలితంగా ఆక్సిజన్ ఉత్పత్తి నిలిచిపోతుంది.

వాతావరణంలో మార్పులు:

కార్బన్ చక్రం క్షీణించిన తరువాత, భూ వాతావరణం అధిక మీథేన్, తక్కువ ఆక్సిజన్‌తో కూడిన ఆదిమ కాలం నాటి భూమి స్థితికి చేరుకుంటుందని పరిశోధన వెల్లడించింది. కిరణజన్య సంయోగక్రియ చేసే జీవుల విస్తరణ కారణంగా భూమి వాతావరణం ఆక్సిజన్‌తో సమృద్ధిగా మారిన 'గ్రేట్ ఆక్సిడేషన్ ఈవెంట్'కు ముందున్న పరిస్థితులను ఇది పోలి ఉంటుంది. ఒక కీలక దశకు చేరుకున్న తర్వాత, కొన్ని వేల సంవత్సరాల వ్యవధిలోనే భూమిపై ఆక్సిజన్ వేగంగా క్షీణిస్తుందని సిమ్యులేషన్లు అంచనా వేస్తున్నాయి. ఆక్సిజన్ తగ్గడంతో పాటు మీథేన్ వాయువు స్థాయిలు గణనీయంగా పెరుగుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో మానవులతో సహా సంక్లిష్టమైన ఏరోబిక్ (ఆక్సిజన్‌పై ఆధారపడే) జీవులు మనుగడ సాగించడం అసాధ్యమని శాస్త్రవేత్తలు తెలిపారు. గతంలో కొన్ని శాస్త్రీయ నమూనాలు, భూమిపై జీవరాశి మరో రెండు బిలియన్ సంవత్సరాల వరకు మనుగడ సాగిస్తుందని అంచనా వేశాయి. అయితే, ఈ నూతన అధ్యయనం ఆక్సిజన్ ఉత్పత్తి అంతమయ్యే సమయాన్ని మరింత ముందుకు తెచ్చింది. భూమిపై జీవరాశి అంతిమ వినాశం గురించి తెలిసినప్పటికీ, ఆక్సిజన్ క్షీణత ఎప్పుడు, ఎలా జరుగుతుందనే కచ్చితమైన వివరాలు ఇప్పటివరకు అస్పష్టంగానే ఉన్నాయని కజుమి ఒజాకి నొక్కిచెప్పారు. ఈ తాజా పరిశోధన, అధునాతన సూపర్ కంప్యూటర్ సిమ్యులేషన్ల ద్వారా స్పష్టమైన అవగాహన కల్పిస్తోందని ఆయన వివరించారు.ం

## టర్కీ, చైనా మీడియా సంస్థల
# సోషల్ మీడియా అకౌంట్లను బ్లాక్ చేసిన భారత్

మొదటి పేజి తరువాయి

ప్రసార సంస్థ 'టీఆర్టీ వరల్డ్' ఎక్స్ ఖాతాను భారత ప్రభుత్వం బుధవారం నిలిపివేసింది. పాకిస్థాన్ ఉపయోగించిన టర్కీ నిర్మిత డ్రోన్లు భారత గగనతలంలోకి చొరబడినట్లు ఫోరెన్సిక్ నివేదికలు వెల్లడైన కొద్ది రోజులకే ఈ చర్య తీసుకోవడం గమనార్హం. పాకిస్థాన్ చేసిన చొరబాటు యత్నాన్ని భారత రక్షణ దళాలు తక్షణమే తిప్పికొట్టాయి, భారత భూభాగానికి ఎలాంటి నష్టం జరగకుండా చూసుకున్నాయి. అదే సమయంలో, చైనా ప్రభుత్వ ఆధ్వర్యంలోని మీడియా సంస్థలైన గ్లోబల్ టైమ్స్, జిన్హువాలకు చెందిన ఎక్స్ ఖాతాలను కూడా కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది. పాకిస్థాన్‌తో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో భారత సైన్యం గురించి ధృవీకరించని, తప్పుదోవ పట్టించే సమాచారాన్ని ఈ సంస్థలు వ్యాప్తి చేస్తున్నాయని ప్రభుత్వం పేర్కొంది. ప్రస్తుతం ఈ ఖాతాలను యాక్సెస్ చేయడానికి ప్రయత్నిస్తే, "ఖాతా నిలిపివేయబడింది. చట్టపరమైన డిమాండ్‌కు ప్రతిస్పందనగా @trtworld భారతదేశంలో నిలిపివేయబడింది" అనే సందేశం కనిపిస్తోంది. 'ఆపరేషన్ సిందూర్' పేరిట పాకిస్తాన్ మరియు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలపై భారత్ కచ్చితమైన వైమానిక దాడులు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ దాడుల అనంతరం టీఆర్టీ వరల్డ్ తప్పుడు సమాచారం, నకిలీ వార్తలను ప్రచారం చేసినట్లు గుర్తించారు.

## ఏపీ అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు నయా ప్లాన్..!
# రూ.3,500 కోట్లతో నౌకా నిర్మాణ కేంద్రం

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలో తీర ప్రాంతాల్లో చేపట్టే ప్రాజెక్టులు, పోర్టులపై సీఎం సచివాలయంలో చేసిన సమీక్ష లో పలు కీలక అంశాలను చర్చించారు. కేంద్ర ప్రభుత్వ పోర్ట్స్, షిప్పింగ్, వాటర్ వేస్ శాఖ సెక్రటరీ టీకే.రామచంద్రన్ తో పాటు పలువురు కేంద్ర రాష్ట్ర అధికారులతో జరిగిన సమావేశం లో రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పోర్టులు, కొత్తగా నిర్మాణం అవుతున్న పోర్టుల స్థితిగతుల పై చర్చించారు.

ప్రతీ 50 కిలోమీటర్లకు ఒక పోర్ట్


తీర ప్రాంతంలో ప్రతి 50 కి.మీ ఒక పోర్ట్ లేదా ఒక ఫిషింగ్ హార్బర్ నిర్మించాలనే ఆలోచనతో తాము ఉన్నామని సిఎం చంద్రబాబు కేంద్ర ప్రభుత్వ అధికారులకు తెలిపారు. రాష్ట్ర విభజన సమయంలో నెల్లూరు జిల్లా దుగరాజపట్నంలో పోర్ట్, ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు నాడు కేంద్రం అంగీకరించింది. కొత్త జిల్లా ఏర్పాటుతో తిరుపతి జిల్లా పరిధిలోకి వచ్చిన దుగరాజపట్నంలో షిప్ బిల్డింగ్ అండ్ రిపేర్ క్లస్టర్ ఏర్పాటు అంశంపై వారితో చర్చించారు. ఇనిషియల్ ఫీజిబులిటీ రిపోర్ట్ ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో 2 వేల ఎకరాల్లో షిప్ బిల్డింగ్ సెంటర్ ఏర్పాటుకు నిర్ణయించారు. దుగరాజపట్నంలో నౌకా నిర్మాణం, మరమ్మతుల క్లస్టర్, గ్రీన్‌ఫీల్డ్ పోర్ట్‌తో కలిపి అభివృద్ధి చేస్తారు. 4 డ్రై డాక్‌లు, అవుట్ ఫిటింగ్ జెట్టీలు, షిప్ లిఫ్ట్ సౌకర్యం కలిగిన నౌకా నిర్మాణ కేంద్రం ఏర్పాటు చేయనున్నారు. షిప్ బిల్డింగ్ పరిశ్రమకు 1000 ఎకరాలు, అనుబంధ పరిశ్రమలకు మరో 1000 ఎకరాలు భూమి అవసరం ఉంటుంది. ఈ ప్రాజెక్టు చేపట్టడానికి కేంద్రం దాదాపు రూ.3,500 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ చేపడుతుంది. భూసేకరణతో పాటు పరిశ్రమకు అనువైన ప్రాంతంగా దీన్ని తీర్చిదిద్దుతారు.

స్పెషల్ పర్పస్ వెహికల్

ఇందుకోసం స్పెషల్ పర్మస్ వెహికిల్ ఏర్పాటు చేసి ప్రపంచ స్థాయి సంస్థలను ఆహ్వానించి ఇక్కడ షిప్ బిల్డింగ్ పరిశ్రమను ఏర్పాటు చేస్తారు. నౌకా నిర్మాణ కేంద్రం ద్వారా దాదాపు రూ.26 వేల కోట్ల పెట్టుబడులు వస్తాయి. ప్రత్యక్షంగా 5 వేల మందికి, పరోక్షంగా 30 వేల మందికి ఈ ప్రాజెక్టు ద్వారా లబ్ది చేకూరుతుంది. ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకువెళ్లేందుకు అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. అవసరమైన కార్యాచరణ వెంటనే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రానికి తలమానికంగా ఉన్న విశాఖ పోర్టులో మరింత చౌకగా సరుకు రవాణాకు అవకాశం కల్పించాలని సిఎం కేంద్ర అధికారులను కోరారు. అదే విధంగా రాష్ట్రంలో క్రూయిజ్ టూరిజం ప్రాజెక్టులకు ఉన్న అవకాశాలను కూడా ఈ సమావేశంలో అధికారులు వివరించారు. పోలవరం, శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాంతాల్లో రివర్ క్రూయిజ్ సర్క్యూట్స్ ను అభివృద్ధి చేసే అంశంపై అధ్యయనం చేయాలని అధికారులకు సిఎం సూచించారు.

# వ్యవసాయ రంగంలో ఏపీ నంబర్ వన్?

మొదటి పేజి తరువాయి




ఈ సందర్భంగా ఆయన 'పాత్ వేస్ టు ప్రాస్పెరిటీ', నెక్స్ట్- జెన్ యానిమల్ హస్బెండ్రీ', 'విజనరీ' అనే మూడు పుస్తకాలను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడుతూ ఆధునిక సాంకేతికత, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా పశుసంవర్ధక విభాగంలో సమ్మిళిత, స్థిరమైన వృద్ధి, భవిష్యత్ ప్రణాళికలు, పేదరిక నిర్మూలన వంటి వాటిపై రాసిన ఈ పుస్తకాలు ఉపయోగపడతాయ న్నారు. సాంకేతికత ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉందని చెప్పారు. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులు ఉన్నారని, వారిలో తెలుగు వాళ్లే అధికమన్నారు. ప్రపంచంలో యువత ఎక్కువగా ఉండేది భారత్ లోనే నని చెప్పారు. గతంలో ఏ పని చేయాలన్న ప్రభుత్వం అనుమతి అవసరమన్నారు. 1991లో ఆర్థిక సంస్కరణలు రాగానే మార్పులు వచ్చాయని తెలిపారు. అప్పుడప్పుడే వస్తున్న ఐటీని సద్వినియోగం తీసుకున్నామని తెలిపారు. అప్పుడే వచ్చిన ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఏ పనులైన సులువుగా చేసుకుని పరిస్థితి వచ్చిందని తెలిపారు. గతంలో రోడ్లు గుంతలుగా ఉండేవని, ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో వాటిని చక్కగా నిర్మించారని వివరించారు. తాను నిత్య విద్యార్థిని అని, ఎల్లప్పుడూ నేర్చుకోవడానికి ప్రయత్నిస్తానని తెలిపారు.

పేదరికం లేని సమాజమే లక్ష్యం

పేదరికం లేని సమాజమే లక్ష్యంగా పనిచేస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. సంపద సృష్టించాలి.. ప్రజలకు అందించాలి అనేది తన ధ్యేయమన్నారు. ఇష్టపడి పని చేస్తే కష్టం ఉండదని తెలిపారు. వాట్సాప్ గవర్నెన్స్ లో ఇప్పటికే 330 సర్వీసులు ఇస్తున్నామని, మరి కొద్ది రోజుల్లో 400కు పెంచుతామని వెల్లడించారు రెండు మూడు నెలల్లో వాట్సప్ గవర్నన్స్?పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకొస్తామని తెలిపారు. ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త ఎదగాలని పిలుపునిచ్చారు. అందుకే రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. దేశంలో మైక్రో ఇరిగేషన్ కు ఆంధ్రప్రదేశ్ చిరునామా కావాలని ఆకాంక్షించారు. సాంకేతిక యుగంలో సమర్థత పెంచుకోవాలని చంద్రబాబు సూచించారు.

# రూ. 22వేల కోట్లతో అనంతపురం జిల్లాలో రెన్యూ ఎనర్జీ కాంప్లెక్స్

మొదటి పేజి తరువాయి



గుంతకల్లు నియోజకవర్గం బేతపల్లిలో రెన్యూ సంస్థ రూ. 22వేల కోట్లతో భారతదేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ రెన్యువబుల్ పవర్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయనుంది. ఈ నెల 16వ తేదీన రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఈ భారీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నారు. దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో మంత్రి లోకేశ్, రెన్యూ ఛైర్మన్ సుమంత్ సిన్హా నడుమ జరిగిన వ్యూహాత్మక చర్చలు ఫలించడంతో ఆరేళ్ల తర్వాత రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రెన్యూ పవర్ ముందుకు వచ్చింది. రెన్యూ ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టు భారతదేశంలోనే అతిపెద్ద పునరుత్పాదక ఇంధన పెట్టుబడులలో ఒకటిగా నిలవనుంది. ఈ ప్రాజెక్టు తొలిదశలో రెన్యూ సంస్థ 587 మెగావాట్ల సోలార్, 250 మెగావాట్ల విండ్, 415 మెగావాట్ల సామర్థ్యం గల బ్యాటరీ స్టోరేజి యూనిట్లపై రూ.7 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. వివిధ దశల్లో 1800 మెగావాట్ల సోలార్, 1 గిగావాట్ విండ్, 2000 మెగావాట్ల సామర్థ్యం గల బ్యాటరీ స్టోరేజి యూనిట్లపై మొత్తంగా రూ. 22 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్టు దేశంలోనే అతిపెద్ద రెన్యువబుల్ పవర్ కాంప్లెక్స్ గా ఆవిర్భవించడమే గాక ఏపీ క్లీన్ ఎనర్జీ కెపాసిటీ, గ్రిడ్ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుంది. 2019కి ముందు 777 మెగావాట్ల సామర్థ్యంతో ఏపీ పునరుత్పాదక ఇంధనరంగంలో ప్రధాన పెట్టుబడిదారుగా ఉన్న రెన్యూ... ఆ తర్వాత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ అరాచక విధానాలతో పెట్టుబడులు పెట్టడం ఆపేసింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక పునరుత్పాదక ఇంధన రంగం మళ్లీ పట్టాలెక్కింది. గతేడాది అక్టోబర్ లో క్లీన్ ఎనర్జీ పాలసీని ప్రభుత్వం విడుదల చేసింది. చంద్రబాబు ప్రభుత్వం అనుసరిస్తున్న ఇండస్ట్రీ ఫ్రెండ్లీ విధానాలు, పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణం, రెన్యూవబుల్ ఎనర్జీ పరిశ్రమలకు అందిస్తున్న ప్రోత్సాహకాలను దావోస్ చర్చల్లో మంత్రి లోకేశ్ రెన్యూ పవర్ ఛైర్మన్‌కు వివరించారు. పరిశ్రమల ఏర్పాటుకు ఫాస్ట్-ట్రాక్ అనుమతులు, ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలు పునరుత్పాదక ఇంధనరంగంలో పెద్దఎత్తున పెట్టుబడులకు మార్గం సుగమం చేయడమేగాక పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని నింపాయి. దీంతో పునరుత్పాదక ఇంధనరంగంలో పెట్టుబడుల ప్రవాహం మొదలైంది. వచ్చే ఐదేళ్లలో 72 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు రాష్ట్రానికి తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకున్న మంత్రి లోకేశ్ ఇప్పటికే పలు కంపెనీలతో చర్చలు జరిపి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పించారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. 65వేల కోట్లతో 500 సీబీజీ ప్లాంట్ల ఏర్పాటుకు రిలయన్స్ సంస్థ ముందుకు రాగా, కనిగిరిలో తొలిప్లాంట్ కు మంత్రి లోకేశ్ ఇటీవల భూమిపూజ చేశారు. టాటా పవర్ (7వేల మెగావాట్లు, రూ.49వేల కోట్ల పెట్టుబడి), ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు (రూ.1.86 లక్షల కోట్లు), వేదాంత అనుబంధ సంస్థ సెరెంటికా (10వేల మెగావాట్లు, రూ. 50వేల కోట్లు), ఎస్ఎఈఎల్ ఇండస్ట్రీస్ (1200 మెగావాట్లు, 6వేలకోట్ల పెట్టుబడులు), బ్రూక్ ఫీల్డ్ (8వేల మెగావాట్లు, రూ.50వేలకోట్ల పెట్టుబడి) తదితర ప్రఖ్యాత సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. రాబోయే రోజుల్లో గ్రీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ గమ్యస్థానంగా నిలవనుంది.

## మావోయిస్టుల ఎన్కౌంటర్.. శాంతి చర్చలపై కేంద్రకమిటీ సంచలన లేఖ

మొదటి పేజి తరువాయి

మావో యిస్టులు ప్రాణాలు కోల్పోయారు. బీజాపూర్ జిల్లా శివారు లంకపల్లి అడవుల్లో నిన్న 30 మందికి పైగా మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడే మావోయిస్టులు తాజాగా శాంతి చర్చల అంశాన్ని తెరపైకి తెచ్చారు. కేంద్రంతో చర్చలకు తాము సిద్ధమని ఓ లేఖ విడుదల చేశారు. తాము శాంతి చర్చలకు సిద్ధమంటూ మావోయిస్టులు సంచలన ప్రకటన చేశారు. ఈ మేరకు మావోయిస్టు కేంద్ర కమిటీ లేఖ విడుదల చేసింది. ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం తమతో శాంతి చర్చలకు సుముఖంగా ఉందా ? లేదా? అన్నదానిపై స్పష్టత ఇవ్వాలని లేఖలో పేర్కొంది. ప్రజల సమస్యల పరిష్కారానికై ఈ శాంతి చర్చలు జరపాల్సిన అవసరం ఉందన్న మావోయిస్టు కేంద్రకమిటీ.. ఇందుకు తెలంగాణ ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపింది. తమ పార్టీ కేంద్రకమిటీ తరఫున తాను ప్రజా సమస్యల పరిష్కారానికై కాల్పుల విరమణ ప్రకటించి, శాంతి చర్చలు జరపాలని ఏప్రిల్ 25న రెండవసారి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశానని, దీనిపై తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించడం ఆనందించదగిన విషయమన్నారు. దీనిపై కేంద్రం నుంచి, ఛత్తీస్ గఢ్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వ్యతిరేక స్పందన రావడం గమనార్హమన్నారు. కాల్పుల విరమణ ప్రసక్తే లేదని, మావోయిస్టులు ఆయుధాలను వదలకుండా ఉంటే వారితో శాంతి చర్చలకు సిద్ధంగా లేమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, ఛత్తీస్ గఢ్ డిప్యూటీ సీఎం, హోంమంత్రి విజయ్ శర్మ తెలిపారన్నారు. తాము కాల్పుల విరమణ చేస్తే మావోయిస్టులు బలపడతారని మోదీ ప్రభుత్వం, గోదీ మీడియా ప్రచారం చేస్తున్నాయని, ఇందులో ఏ మాత్రం వాస్తవం లేదన్నారు. ఏ దేశంలోనైనా ప్రజా వ్యతిరేక విధానాలే విప్లవకారులు బలపడేందుకు పునాది కల్పిస్తాయని, సమాజంలో భూమి సమస్య, ఆకలి, పేదరికం, సామాజిక, ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, మహిళల సమస్యలు, దళితుల సమస్యలు, కుల సమస్య, జాతుల సమస్య, తదితర మౌలిక సమస్యలు ఉన్నంత వరకూ ఈ పునాది ఉంటుందన్నారు. ప్రభుత్వ విధానాలు ప్రజలకు అనుకూలంగా ఉంటే విప్లవకారులు బలపడే అవకాశం ఉండదన్నారు. తమ పార్టీ ప్రభుత్వం ముందుకు తీసుకొచ్చిన ప్రజా సమస్యలను పరిష్కరించే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే శాంతి చర్చలు జరిపి, సమస్యలకు సరైన పరిష్కారాలను కనుగొని ఒక ఒప్పందానికి వస్తే.. విప్లవోద్యమ ప్రాంతాల్లో రాజ్యహింసకు, మా సాయుధ పోరాటానికి పునాది లేకుండా పోతుందన్నారు. కాబట్టి తమతో శాంతి చర్చలు జరిపేందుకు మోదీ ప్రభుత్వం సిద్ధమో, కాదో స్పష్టం చేయాలని కోరారు.ం

## ఆదాయం లేకపోయినా అప్పులకు వడ్డీలు చెల్లిస్తున్నాం..

మొదటి పేజి తరువాయి

గత పదేళ్ల పాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇండ్లు ఇస్తామని మభ్యపెట్టిందని ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తున్నామని అన్నారు. ధనిక రాష్ట్రాన్ని బీఆర్ఎస్ చేతిలో పేడితే.. రూ.7 లక్షల కోట్ల అప్పులు చేసి వెళ్లిపోయిందని ఆరోపించారు. ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టినా.. రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ పథ కాలను సమర్ధవంతంగా అమలు చేస్తున్నామని ఆదాయం లేకపోయినా అప్పులకు వడ్డీలు చెల్లిస్తు న్నామని డిప్యూటీ సీఎం భట్టి కీలక వ్యాఖ్యలు పేర్కొన్నారు. 90 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం అందజేస్తున్నామని అన్నారు.

అసత్య ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దు.. నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా రూ.9 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించామని మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. జూన్ 2న లబ్ధిదారులకు ఆర్థిక సాయానికి సంబంధించి ధృవీకరణ పత్రాలను అందజేస్తామని అన్నారు. రాజీవ్ యువ వికాసం స్కీమ్‌కు సంబంధించి సోషల్ మీడియాలో సిబిల్ స్కోర్ పేరుతో అసత్య ప్రచారం జరుగుతోందని ఆయన మండిపడ్డారు. ఫేక్ ప్రచారాలను ఎవరూ నమ్మొద్దని యువతకు విజ్ఞప్తి చేశారు.

ఇందిరమ్మ ఇండ్లకు రూ.22,500 కోట్లు.. రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేదలకు ఇదిరమ్మ ఇండ్లు నిర్మించి ఇచ్చేందుకు ప్రభుత్వం రూ.22,500 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. ఇళ్లు లేని వాళ్లు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. నిజమైన లబ్ధి దారులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఇక వ్యవసాయం, ఉచిత విద్యుత్ కోసం ప్రభుత్వం ఏటా రూ. 12,500 కోట్లు ఖర్చు చేస్తోందని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజలపై పన్నుల భారం మో పకుండా కాంగ్రెస్ సర్కార్ సమర్ధవంతంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. త్వరలోనే ఇందిర సౌర గిరిజన వికాసం కింద ఆదివాసీ రైతులకు బోర్లు, సోలార్ పవర్‌తో నడిచే పంప్? సెట్లు, డ్రిప్ పరికరాలను అందజేస్తామని అన్నారు. ఈనెల 18న నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేటలో సీఎం రేవంత్ రెడ్డి ఆ పథకాన్ని ప్రారంభించబోతున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. తెలిపారు.

## ఈ నెల 25న ప్రధాని మోదీ కీలక సమావేశం ..
## ఢిల్లీకి చంద్రబాబు, పవన్

మొదటి పేజి తరువాయి

ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు సైతం ఈ సమావేశానికి హాజరుకానున్నారు. ఈ సమావేశంలో ఆపరేషన్ సిందూర్ చేపట్టడానికి గల ముఖ్య ఉద్దేశాన్ని ఎన్డీఏ నేతలకు వివరించనున్నట్లు సమాచారం. ఆపరేషన్‌లో ఉగ్రవాద శిబిరాలపై చేసిన దాడుల గురించి వివరించే అవకాశం ఉంది. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు దేశ వ్యాప్తం గా రాజకీయ పార్టీలు, ప్రజల నుంచి ప్రశంసలు లభించాయి. ప్రతిపక్ష నేతలు సైతం ప్రధాని తీసుకు న్న నిర్ణయాన్ని ప్రశంసించారు. అయితే భారత ప్రభుత్వం కాల్పుల విరమణకు అంగీకరించడంతో ఎన్డీఏ ప్రభుత్వంపై విపక్షాల నుంచి విమర్శలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆపరేషన్ సిందూర్, అనంతర పరిణామాలపై ఎన్డీఏ నేతలకు అవగాహన కల్పించడం ద్వారా విమర్శలను తిప్పికొట్టేలా చేయాలని ప్రభుత్వ పెద్దలు భావిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే ఎన్డీఏ కీలక భేటీ జరగనుంది. ఉగ్రవాదులపై ప్రతీకారం తీర్చుకునేందుకు ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుందని మరోసారి స్పష్టం చేయనున్నారు. ఈ కీలక భేటీకి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హాజరుకానున్నట్లు సమాచారం.

## కల్నల్ సోఫియా ఖురేషీపై బీజేపీ మంత్రి వ్యాఖ్యలు... షర్మిల ఫైర్

మొదటి పేజి తరువాయి

మతపరమైన, లైంగిక వివక్షాపూరిత వ్యాఖ్యలు అత్యంత అవమానకరమని, దిగ్భ్రాంతికి గురిచేశాయని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ వ్యాఖ్యలు కేవలం ఆయన నోరు జారిన మాటలు కావని, బీజేపీ మనస్తత్వంలో పేరుకుపోయిన కుళ్లుకు ఇది స్పష్టమైన నిదర్శనమని ఆమె అభిప్రాయపడ్డారు. ఓ మహిళా ఆర్మీ అధికారిణిపై బీజేపీ మంత్రి చేసిన వ్యాఖ్యలు సమాజంలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో వైఎస్ షర్మిల స్పందించారు. "మంత్రి కున్వర్ విజయ్ షా, కల్నల్ సోఫియా ఖురేషీపై చేసిన మతతత్వ, లైంగిక వివక్షాపూరిత దాడి కేవలం మాటల్లో పొరపాటు కాదు. ఇది బీజేపీ మనస్తత్వంలోని కుళ్లును ప్రతిబింబిస్తుంది. ఆయన వ్యాఖ్యలకు మద్దతుగా చప్పట్లు కొట్టిన వారు ఈ విషయాన్ని మరింత ధృవపరిచారు" అని షర్మిల పేర్కొన్నారు. "మోదీ అండ్ కో గొప్పగా చెప్పుకునే 'కొత్త భారతదేశం' ఇదేనా?

గౌరవనీయులైన మహిళా అధికారులను ఇంత నీచమైన మతోన్మాదంతో అవమానించడమేనా నవభారతం?" అని షర్మిల తీవ్ర స్వరంతో ప్రశ్నించారు. ఇది విడిగా జరిగిన సంఘటన కాదని, బీజేపీ మౌలిక సిద్ధాంతమే మతపరమైన ధృవీకరణపై ఆధారపడి ఉందని షర్మిల ఆరోపించారు. "దేశభక్తి ముసుగులో విద్వేషాన్ని దాచిపెట్టి, మతతత్వ రాజకీయాలు చేయడం బీజేపీకి అలవాటుగా మారింది. కేవలం ఎన్నికల లబ్ధి కోసం భారతీయుల మధ్య విభజన రేఖలు గీస్తూ, మన సమాజపు సున్నితమైన నిర్మాణాన్ని అస్థిరపరుస్తున్నారు" అని ఆమె విమర్శించారు. దేశ ఐక్యతను దెబ్బతీస్తూ, మహిళలను అగౌరవపరుస్తూ, ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటు తెస్తున్న ఇటువంటి వారిని భారతదేశం తిరస్కరించాల్సిన సమయం ఆసన్నమైందని షర్మిల వ్యాఖ్యానించారు. దేశ ప్రయోజనాలను కాలరాస్తూ, విద్వేషాన్ని వ్యాప్తి చేసే శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు.

## విలీనం కాకపోతే మీ పార్టీని రద్దుచేసుకుంటారా?..
## బీజేపీకి అద్దంకి దయాకర్ సవాల్

మొదటి పేజి తరువాయి

ప్రజలు గమనించే ఆ పార్టీలను పాతాళంలోకి తొక్కేశారన్నారు. డీల్ కుదిరిందని చెబుతున్న ఎన్వీఎస్ ప్రభాకర్ ఎవరెవరి మధ్య ఈ డీల్ కుదిరిందో చెప్పాలన్నారు. గతంలో కూడా ఇలా ఆరోపణలు చేస్తే ఏం జరిగింతే మీకు తెలుసన్నారు. బీజేపీ నేతల మెదడు మోకాళ్ల నుంచి అరికాళ్లలోకి పడిపోయిందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటల రాజేందర్ ఇప్పుడు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడు తున్నారు. వీళ్ల మొఖాలు మారుతున్నాయే తప్ప వీరు మాట్లాడుతున్న అబద్ధాలు మారడం లేదన్నారు. కేసీఆర్ పార్టీ నుంచి గెంటేసిన సందర్భంలో కూడా ఇంతలా మాట్లాడని ఈటల రాజేందర్ పార్టీ అధ్యక్ష పదవి కోసమే లేక తన రాజకీయ మనుగడ కోసమే రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని విమర్శించారు. బీజేపీ నేతలు ఫ్రస్టేషన్ లో మాట్లాడుతున్నారని వారు తలకిందులు చేసినా తెలంగాణలో అధికారం రాదన్నారు.

## గవర్నర్ తో మంత్రి పొంగులేటి భేటీ..
## ఆ రెండు కీలక కార్యక్రమాలు గవర్నర్ దృష్టికి

మొదటి పేజి తరువాయి

గవర్నర్ ఆలోచన, సీఎం సూచనల మేరకు గిరిజన నియోజకవర్గాల్లో అదనంగా 500-700 ఇళ్లను మంజూరు చేస్తున్నామని, ఐటీడీఏ పరిధిలో చెంచు కుటుంబాలకు పదివేల ఇళ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను రాజ్ భవన్ లో మంత్రి పొంగులేటి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ఇందిరమ్మ ఇళ్ల పథకం, భూభారతి చట్టం అమలును గవర్నర్ కు వివరించారు. మొదటి దశలో అత్యంత నిరుపేదలకు ప్రాధాన్యతా క్రమంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేపట్టామని గవర్నర్ దత్తత తీసుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పూసుకుంట, గొగులపూడి, ఆదిలాబాద్ జిల్లా భుర్కి, మంగ్లీ, నాగర్ కర్నూల్ జిల్లా అప్పాపూర్, బౌరాపూర్ గ్రామాల్లో కూడా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు.

**పదేళ్ల భూసమస్యకు భూభారతి పరిష్కారం:**

రాష్ట్రంలో గత పదేళ్లుగా నెలకొన్న భూసమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాలన్న లక్ష్యంతో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గవర్నర్ కు వివరించారు. భూ భారతి చట్టాన్ని గత 17వ తేదీ నుంచి రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో పైలట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్నామని ఈ నెల 5వ తేదీ నుంచి 28 మండలాల్లో అమలు చేస్తున్నామని గవర్నర్ కు తెలిపారు. ఎలాంటి రుసుము లేకుండానే ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు వివరించారు.

## నూతన సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్... శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ

మొదటి పేజి తరువాయి

ఒక అధికారిక కార్యక్రమంలో రాష్ట్రపతి, జస్టిస్ గవాయ్‌తో భారత ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణం చేయించారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ కేంద్ర మంత్రులు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, ఇతర న్యాయ ప్రముఖులు, ఉన్నతాధికారులు మరియు జస్టిస్ గవాయ్ కుటుంబ సభ్యులు హాజరైనట్లు సమాచారం. ఈ సందర్భంగా నూతన సీజేఐ బీఆర్ గవాయ్ కి ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలియజేశారు.

"భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యాను. ఆయన పదవీకాలం అత్యంత విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నాను" అని ప్రధాని మోదీ తన సందేశంలో పేర్కొన్నారు.

## ఘనముగా అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట



ఏలూరు జిల్లా ప్రతినిధి :( భారత్ రిపోర్టర్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కామవరపుకోట మండలం, తాడిచర్ల గ్రామంలో ఘనంగా అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మంచినీరు ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజన సదుపాయం కల్పించారు. తెలుగుదేశం పార్టీ మండలంలో ఉన్నటువంటి గ్రామాలకు సంబంధించిన టిడిపి అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ విధముగా ఉమ్మడి కూటమి నాయకులు కార్యకర్తలు శ్రేణులందరూ పాల్గొన్నారు. వేద పండిత బ్రాహ్మణులు సంబంధిత మంత్రాలతో అగ్ని హెూమం నిర్వహించి గణపతి పూజ మరియు ఆంజనేయస్వామి భక్తులకు ప్రసాదాలు పంచిపెట్టారు. సంబంధిత భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. గ్రామ సర్పంచి, పి. పార్థసారథి దంపతులు శ్రీమతి లక్ష్మీ తులసి ఎం పెంటయ్య శ్రీమతి గిరిజా మనోహరి, ఎం రామకృష్ణ వరప్రసాద్ శ్రీమతి పద్మశ్రీ, ఆర్ రత్న శేఖర్ శ్రీమతి యోగానంద, ఆర్ మాధవరావు శ్రీమతి నాగ తులసి, ఎం సాయి శ్రీమతి దుర్గాప్రసన్న, డి వెంకటేశ్వర్లు శ్రీమతి రామలక్ష్మి, ఆర్ దుర్గారావు శ్రీమతి దుర్గారత్నం, ఎం సోమేశ్వరరావు శ్రీమతి దుర్గ, సి భాస్కరరావు శ్రీమతి శ్రీదేవి, ఏ నాగేశ్వరరావు శ్రీమతి కళ్యాణి ప్రత్యేక పూజలు కూర్చున్నారు. ప్రజలందరి కుటుంబంలో ఎవరికీ ఎటువంటి లోటుపాట్లు లేకుండా రాకుండా మంచి ఆరోగ్యంతో, సుఖ సంతోషాలతో సిరిసంపదలు కలిగి ఉండాలని దేవుని మనస్ఫూర్తిగా కోరుకున్నామని తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి అందాల పోటీల మీద ఉన్న శ్రద్ధ నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో లేదు.బడే నాగజ్యోతి



ములుగు: ప్రతినిధి (భారత్ రిపోర్టర్)ములుగు జిల్లాలోని ఎటునాగారం మండలం గోగుపల్లి గ్రామంలో అకాల వర్షం కారణంగా సరైన సమయంలో వడ్లను కొనుగోలు చేయక తడిసి ముద్దైన వరి ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి




ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అమ్మడానికి కొనుగోలు కేంద్రానికి తెచ్చిన వడ్లు, వడ్ల బస్తాలు వరదల్లో కొట్టుకపోవడంతో దిక్కు తోచని స్థితిలో రైతులు ఉన్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు కన్నీళ్లు పెట్టుకుంటే ఈ ప్రభుత్వానికి కనబడడం లేదా! రైతు లేనిదే రాజ్యం లేదు.అలాంటి రైతులను ఇబ్బందులు పెట్టుకుంటే మీకు పుట్టగతులు ఉండవని ఆమె హెచ్చరించారు. కొనుగోలు కేంద్రానికి తెచ్చిన వడ్లను ఎందుకు కొనుగోలు చేస్తలేరో చెప్పాలని మీ నిర్లక్ష్యం కారణంగా రైతులను నష్టపోతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోఎటురు నాగారం మండల పార్టీ అధ్యక్షులు గడదాస్ సునీల్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, ఎండి ఖజా పాషా, మాజీ వైస్ ఎంపీపీ తుమ్మ సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ కోనేరు నాగేష్, పిఎసిఎస్ డైరెక్టర్ మాదరి రామయ్య, తాడూరి రఘు ఈసం రామ్మూర్తి, కుమ్మరి చంద్రబాబు, కాళ్ల రామకృష్ణ, గండ పెల్లి నరసయ్య, వావిలాల పోశయ్య, గోస్కుల రాంబాబు, ఏనుగుల మహేష్, సదానందం, గుజ్జేటి రాజశేఖర్, పెంచికల లక్ష్మీనారాయణ, మెట్ట కంటి సమ్మిరెడ్డి, వెంకన్న, ఆడపు వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, పరమేష్, ప్రసాద్, రాంబాబు ఎలుకపల్లి వేణు, దాసరి యాదయ్య, మాదరి అశోక్బత్తుల యాదగిరి, అట్టం అమృత, బత్తుల ఉమా, ఈసం సమ్మయ్య, సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

## స్థాయిని మరిచి విమర్శిస్తే రేపు ప్రజలే బుద్ధి చెప్తారు
### బిఆర్ఎస్ పార్టీ యువజన జిల్లా అధ్యక్షుడు కోకిల మహేష్



ములుగు: ప్రతినిధి (భారత్ రిపోర్టర్)ములుగు జిల్లా కేంద్రంలోని మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై ములుగు గ్రంథాలయ సంస్థ చైర్మన్ విమర్శించడం పై మండిపడ్డ బిఆర్ఎస్ పార్టీ. జిల్లా యువజన నాయకుడు కోకిల మహేష్.సంచులు మోసి పదవులు తెచ్చుకున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్.కల్వకుంట్ల కవితక్కను విమర్శించే స్థాయ నీది కాదు కొత్త బిచ్చగాడు పొద్దెరగడు అన్నట్టు చిన్న పదవి రాగానే ఎవరినైన విమర్శించొచ్చు అనుకుంటున్నావేమో. స్థాయి మరిచి మాట్లాడుతున్నావు ములుగు ప్రజలు తగిన బుద్ధి చెప్తారుములుగు కాంగ్రెస్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పై మండిపడ్డ. ములుగు బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు కోకిల మహేష్

## ఉత్సాహంగా పనిచేయాలి పార్టీ కోసం



ఏలూరు జిల్లా ప్రతినిధి:( భారత్ రిపోర్టర్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పోలవరం నియోజకవర్గం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో జనసేన పార్టీ శ్రేణులకు క్రియాశీల సభ్యత్వ కిట్లను జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బాలరాజు అందజేయడం జరిగింది. జనసేన పార్టీ విధివిధానాలు పవన్ కళ్యాణ్ కార్యకర్తల కోసం తీసుకునే జాగ్రత్తలు వివరించారు. ప్రతి ఒక్కరూ చాలా బాగా పనిచేసే సభ్యత్వాలు నమోదు చేశారని ప్రశంసించారు. ఇదే ఉత్సాహంతో పార్టీ కోసం పని చేయాలని తెలపడం జరిగింది.

## క్యాంప్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



ఏలూరు జిల్లా ప్రతినిధి :( భారత్ రిపోర్టర్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఏలూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గుడ్ మార్నింగ్ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఏలూరు నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే బడేటి చంటి తెలపడం జరిగింది. అనంతరం పలు డివిజనలకు చెందిన ప్రజలు ఎమ్మెల్యేలు కలిసి వారి సమస్యలను అర్జీ రూపంలో ఎమ్మెల్యేకు అందజేశారు. ఆ అర్జీలు పరిశీలించి ఆ సమస్యలు పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది.

# 50 వసంతల అరుణోదయ స్ఫూర్తి సభ విజయవంతం
# సభికుల్ని ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
# అరుణోదయ 50 వసంతాల ఆడియో సిడి ఆవిష్కరణ.

### ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ జిల్లాల నుండి విచ్చేసిన ఉద్యమకారులు



కుతుబుల్లాపూర్, 14మ( భారత్ న్యూస్ రిపోర్టర్) అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య (ఏసీఎఫ్)1974 మే,12 న ఏర్పడి నేటికీ 50 వసంతాలు పరిపూర్తి చేసుకున్న సందర్భంగా 2025 మే, 12 న సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరిగిన స్ఫూర్తి సభ విజయవంతమైంది. ఇటీవల కాలంలో అకాల మరణం పొందిన సాహిత్య వేత్త,పరిశోధకుడు అరుణోదయ మిత్రుడైన కామ్రేడ్: (ముత్యం స్మారక హాల్, ఎస్వీకే) లో జరిగిన సభకు ముందు సుందరయ్య పార్క్ నుండి వి ఎస్ టిహాల్ వరకు వందలాది మందితో కళా ప్రదర్శన సాగింది. అరుణోదయ జెండాలు ధరించిన కళాకారులు ఎర్ర చీరలతో, దోతులుకట్టి, గొంగళ్లను భుజాన వేసుకొని చేతిలో జెండాలు పట్టుకొని, నృత్యాలు చేస్తూ, సాంప్రదాయ కళాకారులు వెంటరాగా అత్యంత ఉత్సాహంగా సాగింది. అనంతరం ఖమ్మం జిల్లాకు చెందిన అరుణోదయ సీనియర్ కళాకారుడు, అరుణోదయ రాష్ట్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్: రాములు అరుణోదయ జెండాను ఎగరవేశాడు. అమరుల స్తూపం చుట్టూ బారులు తీరిన కళాకారులు ఎర్రజెండాకు, అమరవీరులకు లాల్ సలాములు చెబుతూ విప్లవ గీతాలు ఆలపించారు. తమ్మారెడ్డి భరద్వాజ, దివి కుమార్, ఏకే ప్రభాకర్, ఎనిశెట్టి శంకర్, కొల్లాపురం విమల, భుజంగరావు, ప్రొఫెసర్ లక్ష్మి,



అంబిక,అనిత,మల్సూర్,రాకేష్, జీవన్ కుమార్,కట్టా భగవంత రెడ్డి, విరసం వరలక్ష్మి, పవన్, సంతోష్, డప్పు భాస్కర్ లు తదితరులు వేదికపై నుండి సభకు అభివాదం చేశారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ( ఏ ఎస్ ఎఫ్) రెండు తెలుగు రాష్ట్రాల గౌరవ అధ్యక్షురాలు: కామ్రేడ్ విమలక్క సభకు సభాధ్యక్షురాలుగా వవహరించడం జరిగింది. అరుణోదయ, పిడిఎస్యు, పి ఓ డబ్ల్యు మూడు విప్లవ ప్రజాసంఘాలకు 50 ఏళ్లు నిండిన సందర్భంగా అరుణోదయ ఆడియో, వీడియో పాటను రూపొందించగా కామ్రేడ్ అంబిక పాటను ఆవిష్కరించడం జరిగింది. అరుణోదయకు 50 ఏళ్లు నిండిన సందర్భంగా సావనీర్ పుస్తకాన్ని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ముద్రించగా అట్టి పుస్తకాన్ని ఎనిశెట్టి శంకర్ ఆవిష్కరించడం జరిగింది. తమ్మారెడ్డి భరద్వాజ (సినీ దర్శక, నిర్మాత) మాట్లాడుతూ... 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న అరుణోదయకు ముందుగా అభినందనలు తెలిపారు. అరుణోదయ తన ఆశయసాధనలో మరింత శక్తిని పొందుకొని ముందుకు కదిలి సాగాలన్నారు.దివి కుమార్ (జన సాహితి అధ్యక్షులు) మాట్లాడుతూ... నక్సల్బరి ఉద్యమం నుండి శ్రీకాకుళం, గోదావరిలోయ ఉద్యమాల ప్రేరణతో అరుణోదయ సంస్థ 1974 లో ఆవిర్భవించడం జరిగిందన్నారు. సాంస్కృతిక రంగంలో జీవితకాలం కృషి చేసిన వారు ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్ తరాలు ముందుకు సాగాలన్నారు. 50 ఏళ్ల సాంస్కృతిక ఉద్యమం అనేక అనుభవాలనుంచిందన్నారు. ఫాసిజంపై పోరాడాల్సినటువంటి అవసరం నేడు ఎంతైనా ఉందన్నారు. ఈ క్రమంలో అందరం కలిసి ముందుకు సాగాలన్నారు.జీవన్ కుమార్ (మానవ హక్కుల వేదిక) మాట్లాడుతూ.. పాట ప్రజలది, కష్టజీవులదన్నారు. అరుణోదయ పాటను ప్రజల నుండి సేకరించిందన్నారు. అందులో రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలను చొప్పించి మళ్లీ ప్రజల దగ్గరకు పాట రూపంలో అరుణోదయ తీసుకెళ్లిందన్నారు. పాట సమాజాన్ని చాలా ప్రభావితం చేసిందన్నారు. రైతుల గురించి, స్త్రీల గురించి, పీడిత ప్రజల గురించి అనేక పాటలను అరుణోదయ ముందుకు తీసుకు వచ్చిందని ఈ సందర్భంగా కొనియాడారు అరుణోదయ తన కృషి ఇంకా ముందుకు కొనసాగించాల్సి ఉందని అన్నారు. మనమందరం సంస్థకు అండగా ఉండాలని, పాటను ప్రజల దగ్గరికి తీసుకెళ్లడానికి పరిశోధనలు జరగాలని అన్నారు.

**ప్రొఫెసర్// కొండా నాగేశ్వరావు మాట్లాడుతూ...**

50 ఏళ్ల కాలంలో అరుణోదయ ప్రజల పక్షాన పోరాటం చేసిందన్నారు. ఈ క్రమంలో అనేక అడ్డంకులు,నిర్బంధాలను ఎదుర్కొన్నదన్నారు. ప్రజా ఉద్యమాలలో అరుణోదయ ఉందన్నారు. అరుణోదయ తన మాటను, పాటను ప్రజలకు అంకితం చేసిందన్నారు. అరుణోదయ ప్రజా సాంస్కృతి ఉద్యమాన్ని తన భుజాలపై మోసి ఉపా కేసులను ఎదుర్కొందన్నారు. పాలకులు కగార్ పేరు మీద ప్రజల పైన యుద్ధం చేయడం సరైనది కాదన్నారు. అంటరానితనం, కుల నిర్మూలన పోరాటాలు, బహుజన బతుకమ్మ బతుకమ్మ లాంటి ఎన్నో కార్యక్రమాలను అరుణోదయ ముందుకు తీసుకొని వెళ్ళింది అన్నారు. పాట ద్వారానే రాజకీయ, ఆర్థిక, సామాజిక, అంశాలను ప్రజలకు సులభంగా అర్థం చేయించగలరని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కృషిని విమలక్క బలంగా చేస్తుందని తన అభిప్రాయాన్ని వెళ్లబుచ్చారు. సాంస్కృతిక ఉద్యమంలో ప్రజల కోసం ప్రాణాలర్పించిన కళాకారులు ఎందరో ఉన్నారని వారందరికీ జోహార్లు అర్పించారు. నేడు పాటలపై, మాటలపై నిర్బంధం కొనసాగుతుందన్నారు.50 ఏళ్ల ప్రస్థానం చిన్న విషయం కాదన్నారు. ఎన్నో ఆలోచనలు, అనుభవాలను, ఆటంకాలను, దాడులను సమీక్షించుకొని మరింత శక్తితో ప్రజల కలలు నెరవేర్చేందుకై ముందుకు సాగాలని,దోపిడీ,పీడనలను ఎదిరించడానికి ప్రజా సంస్కృతిని నిర్మాణాన్ని పటిష్టం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు.

**ఎనిశెట్టి శంకర్ మాట్లాడుతూ...**

1970 దశకంలో ఏర్పడిన అరుణోదయ సమాజంలో ఉన్న దోపిడీ, పీడలకు వ్యతిరేకంగా పని చేస్తుందన్నారు. అరుణోదయ పీడతుల పక్షాన నిలబడిందన్నారు. కుల పోరాటాలు,పర్యావరణ, బహుజన బతుకమ్మ, స్త్రీల సమస్యలను అరుణోదయ ప్రజల్లోకి తీసుకెళ్లిందన్నారు ఈ కార్యక్రమంలో.. రమేష్ పోతుల, ఏపూరి మల్సూర్, రాకేష్, అనిత( అరుణోదయ), ప్రొఫెసర్ కాసిం సార్,




మోత్కూరు శ్రీనివాస్, అరుణ (స్త్రీ విముక్తి ), పట్లోళ్ల నాగిరెడ్డి ఆర్ సి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు, సుజ్ఞానమ్మ, సుధాకర్ ( ఆంధ్రప్రదేశ్ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ), రాము పవర్ (ముంబాయి ), బిఎస్ రాములు, ప్రొఫెసర్ లక్ష్మి, కాకి భాస్కర్, విరసం వరలక్ష్మి, జిలుకర శ్రీనివాస్, ఓయూ జేఏసీ నేత దరువు అంజన్న,కోలార్ శాంతమ్మ( కర్ణాటక), రాయలసీమ కళావేదిక వెంకటసుబ్బయ్య, సుంకులు రాష్ట్ర అధ్యక్షులు మల్లేష్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నాయకులు కరీం భాష, రాష్ట్ర నాయకులు సతీష్, విశాఖ అరుణోదయ నాయకులు మస్తాన్, డప్పు భాస్కర్ ( వస్తాది బిస్మిల్లా ఖాన్ అవార్డు గ్రహీత ), ప్రజా కళామండలి సత్తన్న, అరుణోదయ విజయ్, గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సూర్యం, తదితరులు పాల్గొన్నారు.

## అన్నప్రాసన వేడుకలో ఎమ్మెల్యే



ఏలూరు జిల్లా ప్రతినిధి:( భారత్ రిపోర్టర్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పెదవేగి మండలం, రాట్నాలకుంటలో రాట్నాలమ్మ తల్లి ఫంక్షన్ హాల్ లో జరిగిన లింగపాలెం మండలం సింగగుడెం గ్రామ పార్టీ అధ్యక్షులు బొంతు రాంబాబు మనవడు వేదాంత్ అన్నప్రాసన వేడుకకు హాజరై వేదాంత్ ను ఆశీర్వదించిన చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్. ఆయనతోపాటు లింగపాలెం మండలం నాయకులు కార్యకర్తలు బంధువులు పాల్గొనడం జరిగింది.

## ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల నిర్ణయానికి, ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుంది: మాజీ జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్ యాదవ్



చిన్నంబావి మండలం (భారత్ రిపోర్టర్):ప్రజా ప్రభుత్వం ఎప్పటికైనా ప్రజలకు అనుగుణంగా పనిచేసే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణలో కొనసాగుతున్న ప్రజా ప్రభుత్వం ఎప్పుడు ప్రజల నిర్ణయాన్ని కట్టుబడి ఉండాలని, ప్రజా సంక్షేమానికి పనిచేయాలని, విమర్శించే వారికి స్వేచ్ఛనిస్తూ, మరో 10 కాలాలు తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కొనసాగాలన్ని ఉమ్మడి మండల మాజీ జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్రాన్ని అప్పుల కుప్పటీగా మార్చిన గత ప్రభుత్వానికి భిన్నంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేయాలి.విమర్శలను, ఆరోపణలను,వ్యక్తిగతంగా చేస్తున్న కక్షపూరిత కుట్రలను ఎదురుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలు నడిపించడం అది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యమవుతుంది.ఇప్పుడున్న ప్రాజెక్టులు గతంలో ప్రారంభించే సమయంలోన ఎన్నో ఆరోపణలు విమర్శలు వచ్చాయి.నాడు విమర్శించిన వారే నేడు ఆ ప్రాజెక్టులను మేము తెచ్చాం, మేము తెచ్చామని పోటీ పడుతున్నారు.ఇది కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరూ ఏది ఏమైనా నేడు రాజీవ్ యువ వికాసం పథకంలో ప్రజల ఆకాంక్ష మేరకు సిబీల్ స్కోర్ విధానాన్ని ఎత్తివేసినందుకు...దానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్కకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, మా ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తూ, రాష్ట్రాన్ని పర్యాటక రంగంలో అభివృద్ధి చేస్తూ, సంస్కార, సంప్రదాయ విలువలను చాటి చెప్తున్నా ఆత్మగౌరవ పోరాట పెద్దలు పర్యాటక శాఖ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ నియోజక వర్గ ప్రాంత నుండి రాష్ట్రస్థాయిలో ముఖ్యపాత్ర పోషిస్తున్నందుకు వారికి పత్రికంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్ని ఉమ్మడి మండల మాజీ జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్ యాదవ్ తెలిపారు.

## కాకునూరు వెంకటస్వామి భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన చిన్నంబావి మండల మాజీ జడ్పిటిసి కేసిరెడ్డి వెంకట్రామమ్మ చిన్నారెడ్డి



చిన్నంబావి మండలం (భారత్ రిపోర్టర్): చిన్నంబావి గ్రామంలో కాకునూరు వెంకటస్వామి గతంలో గ్రామపంచాయతీ వర్కర్ గా పనిచేసిన అనారోగ్య కారణాలవల్ల నిన్న ఉదయము గ్రామంలో దండోరా వేస్తూ ఆకస్మికంగా మరణించడం జరిగినది అట్టి విషయాన్ని తెలుసుకున్న చిన్నంబావి మండల మాజీ జడ్పిటిసి వెంకటస్వామి భౌతిక దేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తపరుస్తూ కుటుంబ సభ్యులను ఓదార్చి 5000 ఆర్థిక సాయం అందించారు ఎల్లవేళలా అండగా ఉంటామని వారి కుమారులకు మనోధైర్యం అందించారు.మాజీ జెడ్పిటిసి కేసిరెడ్డి వెంకట్రామమ్మ చిన్నారెడ్డి తో పాటు సింగల్ విండో డైరెక్టర్ దేగ శేఖర్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కృష్ణ చంద్రుడు వెంకట్ తదితరులు ఉన్నారు.

## కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం తరలించేందుకు లారీల సమస్య లేకుండా చూడాలి

# ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లను అదేశించినా అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు



వనపర్తి జిల్లా ప్రతినిధి (భారత్ రిపోర్టర్):బుధవారం అదనపు కలెక్టర్ మదనపూర్ గోదాము, ఆత్మకూరు మండలంలోని ఆరేపల్లి వరి కొనుగోలు కేంద్రం, ఆత్మకూరులో రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు.తూకం చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించడానికి అవసరమైన లారీలు పెట్టడంలో నిర్లక్ష్యం వహిస్తున్న ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లతో అదనపు కలెక్టర్ మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం వేడిన వెంటనే లారీల్లో ట్రాన్స్పోర్ట్ చేసే విధంగా లారీలు పెట్టాలని ఆదేశించారు. వరి కొనుగోలు కేంద్రాల్లో వచ్చిన వడ్లు తాలు, చెత్త లేకుండా చూసి సరైన తేమ వచ్చిన వెంటనే ధాన్యం తూకం వేయాలని, తూకం వేసిన వడ్లను వెంటనే మిల్లులకు తరలించాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. ఆత్మకూర్ అమర్చింత మండలాల్లో ఎక్కడ కూడా రవాణా సమస్యలు లేకుండా రోజు 4 లారీలు పెట్టాలని ట్రాన్స్పాట్ కాంట్రాక్టర్ ను ఆదేశించారు.అకాల వర్షాలు కురుస్తున్నందున రైతులు తెచ్చిన వడ్లు పాడింకాకుండ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వడ్లపై టార్పాలిన్ కవర్లు కప్పాలని, వడ్లు తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎక్కువ మంది హమాలీలను పెట్టి త్వరగా లోడ్ చేయాలనీ సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం శ్రీ లక్ష్మీ ఆగ్రోటెక్ రైస్ మిల్ ని తనిఖీ చేసారు. మిల్లుకు వచ్చిన ధాన్యం లారీలను త్వరగా అన్లోడే చేసి తిరిగి పంపించాలని మిల్లర్ యజమానిని ఆదేశించారు. తాలు పేరుతో తూకంలో అదనంగా కోతలు విధించరాదని ఆదేశించారు. ఆత్మకూరు తహసిల్దార్ చాంద్ పాషా, ఇతర అధికారులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

## మృతి చెందిన పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడు (బోడపాటి సువర్ణ రాజు) కుటుంబానికి

### 15 వేల రూపాయలు అందజేసిన... సర్పంచ్ పొడుం పుష్ప



పోలవరం మండలం (భారత్ రిపోర్టర్): యడ్లగూడెం గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడు బోడపాటి సువర్ణ రాజు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పోలవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ పొడుం పుష్ప మృతుని (సువర్ణ రాజు) భార్యకి మట్టి ఖర్చు నిమిత్తం 15 వేల రూపాయలు సర్పంచ్ మరియు సెక్రటరీ కొండలరావు చేతుల మీదుగా ఆమెకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కర్ణాటక ధాన్యాన్ని కొనుగోలు చేస్తే కఠిన చర్యలు : ఏ ఎం సి చైర్మన్.



నారాయణపేట జిల్లా ప్రతినిధి,భార త్ రిపోర్టర్:- జిల్లా పరిధిలోని దామరగిద్ద మండలం,కానుకుర్తి గ్రామ ధా న్య భాండాగారాన్ని నారాయణపేట శాసన సభ్యురాలు చిట్టెం పర్ణిక రెడ్డి ఆదేశాల మేరకు ఏ ఎం సి చైర్మన్ రాంపురం శివారెడ్డి ఆ కస్మిక తనిఖీ చేశారు. గోడౌన్ లోని ధాన్యం నిల్వ ల వివరాలు,రికార్డులను సర్వే చేశా రు. కర్ణాటక నుండి అక్రమంగా ధా న్యాన్ని తరలించి ప్రభుత్వ కొనుగో లు కేంద్రాలలో విక్రయిస్తే చట్టపరం గా చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు.వరి పండించే రైతుల వివ రాలు క్రమం తప్పకుండాగ్రామాలకు వెళ్లి తెలుసుకోవాలని, రైతుల పట్టా పాసుపుస్తకాలను పరిశీలించి వారు ఎన్నిఎకరాలలో ధాన్యాన్ని పండిస్తు న్నారో రికార్డ్ చెయ్యాలనిఆదేశించా రు.అక్రమ కొనుగోళ్లను ప్రోత్సహించి న చో వ్యవసాయ అధికారులు, ధా న్యం కొనుగోలు దారులను రైస్ మి ల్లుల యజమానులను చట్టపరంగా శిక్షిస్తామని హెచ్చరించారు. రైతుల కు ఎటు వంటి ఆసౌఖర్యాలున్న త మను నేరుగా కలిసి విన్న వించు కో వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ లక్ష్మణ్, వ్యవసాయ అధికారులు,రైతు సంఘాల నాయ కులు, రైతులు పాల్గొన్నారు.

## రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో

### ఉచిత సాంస్కృతిక శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి




చిన్నంబావి మండలం (భారత్ రిపోర్టర్):వేసవి సెలవుల సందర్భంగా రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర బాషా సంస్కృతిక శాఖ వారి సహకారంతో టూరిజం. ఎక్సైజ్ మరియు సంస్కృతిక శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు పిలుపు మేరకు కొల్లాపూర్ పట్టణంలోని మినిస్టేడియం నందు ఈ నెల 18 నుంచి విద్యార్థిని విద్యార్థులు మరియు మహిళలకు ఉచితంగా వివిధ సాంస్కృతిక కళల పట్ల శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.వీటిలో పేరిణి నాట్యం.కర్ణాటక సంగీతం .పెయింటింగ్.బోనాల కోలాటం (మహిళలకు) ఫోక్ డ్యాన్స్.నాటికలు తదితర సాంస్కృతిక కళల పట్ల శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుంది.ఆసక్తి కలిగిన విద్యార్థిని.విద్యార్థులు మహిళలు తమ పేర్లను ఫౌండేషన్ కార్యాలయం నందు నమోదు చేసుకోగలరు వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.9177050558 8309672607 6300141297

# మఖ్తల్ లో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చారిత్రాత్మకం ...

**గత ప్రభుత్వంలో వందకుపైగా నియోజకవర్గాల్లో డయాలసిస్ సెంటర్లు... మఖ్తల్ కు మాత్రం శూన్యహస్తం స్థానిక ఎమ్మెల్యే రాకతో ఏడాదిన్నరకే మఖ్తల్ లో పూర్తి స్థాయిలో అందుబాటులోకి ... ఎమ్మెల్యే శ్రీహరి మానస పుత్రికల్లో డయాలసిస్ సెంటర్ ఒకటి ...**



మక్తల్ నియోజకవర్గం ప్రతినిధి (భారత్ రిపోర్టర్): నారాయణపేట జిల్లా మక్తల్ నియోజవర్గ వాసులకు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న డయాలసిస్ సెంటర్ పూర్తిస్థాయి సౌకర్యాలతో అన్ని హంగులతో అందుబాటులోకి వచ్చిందని, ఇకమీదట మక్తల్ నియోజకవర్గం ప్రజలు డయాలసిస్ సేవల కోసం నారాయణపేట లేదా మహబూబ్నగర్ కు వెళ్లాల్సిన అవసరం లేదని పూర్తిగా మక్తల్ ప్రభుత్వాసుపత్రి పరిధిలోని డయాలసిస్ సెంటర్ లో సేవలను ఉచితంగా అందుకోవచ్చని ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి తెలిపారు. బుధవారం డయాలసిస్ సెంటర్లో అయిదు పడకల సామర్థ్యంతో పేషెంట్లకు డయాలసిస్ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... గత జనవరిలో వైద్యారోగ్య శాఖామంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా డయాలసిస్ సెంటర్ ను దాదాపు కోటి నలభై లక్షల రూపాయలతో ప్రారంభించుకున్నామని, అయితే కొన్ని సౌకర్యాలు అందుబాటులో లేక కాస్త ఆలస్యమైందని, ప్రస్తుతం అన్ని సౌకర్యాలు కల్పించి పూర్తిస్థాయిలో డయాలసిస్ సెంటర్ సేవలను ప్రారంభించుకున్నామని తెలిపారు. దీనిపై ప్రతిపక్షాలు అనవసరంగా రాద్ధాంతం చేశాయని, గత 10ఏళ్లుగా మఖ్తల్ లో డయాలసిస్ సెంటర్ ప్రారంభించాలని ఎందుకు గత పాలకులకు ఆలోచన రాలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 100కు పైగా నియోజకవర్గాల్లో డయాలసిస్ సెంటర్ సేవలు ప్రారంభమయ్యాయని, రాష్ట్రంలో మొత్తం 119 నియోజవర్గాలుంటే 100కు పైగానే నియోజకవర్గాల్లో డయాలసిస్ సెంటర్ సేవలు అందుబాటులోకి రాగా మక్తల్ నియోజవర్గంలో మాత్రం డయాలసిస్ సెంటర్ ను గత పాలకులు ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. సరిహద్దు గ్రామాల్లో ఉన్న ప్రజలు గతంలో నారాయణపేట లేదా మహబూబ్నగర్ కు వెళ్లాలంటే వందకు పైగా కిలోమీటర్లు ప్రయాణించి వ్యయా ప్రయాసలకోర్చి డయాలసిస్ సేవల కోసం చాలా ఇబ్బందులు పడేవారని అన్నారు. ఇక మీదట మక్తల్ లోనే డయాలసిస్ సెంటర్ సేవలు ప్రారంభంతో.. ప్రజల ఇబ్బందులు తొలగించామన్నారు. డయాలసిస్ సెంటర్ నిర్వహణ కోసం దాదాపు నెలకు 5 నుంచి 6 లక్షల వరకు వ్యయం అవుతుందని.. ఏడాదికి కనీసం 60 లక్షల రూపాయలు డయాలసిస్ సెంటర్ నిర్వహణకు ఖర్చు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఇప్పటికే మఖ్తల్ లో 150 పడకల ఆసుపత్రి పనులను ప్రారంభించుకున్నామని .. అతి త్వరలో నిర్మాణం పూర్తి చేసుకొని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వైద్య ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా డయాలసిస్ సెంటర్ సిబ్బందిని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమం లో మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ రవి కుమార్, నేతలు చంద్రకాంత్ గౌడ్, కోళ్ళ వెంకటేష్, మాగనూరు మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, శివరాం రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు ఫయాజ్ ,శాలంబిన్ ఉమర్, నేతలు వల్లంపల్లి లక్ష్మణ్, కావలి తాయప్ప, గాయత్రి అనిల్, కట్ట వెంకటేష్, బోయ వెంకటేష్, మందుల నరేందర్, వాకిటి హనుమంతు, నాగేష్, కావాలి రాజేందర్, నాగరాజ్, కల్లూరి గోవర్ధన్, గుంతలి రవికుమార్, వాకిటి నాగరాజు, బోయ నరసింహ, సురేష్ ,నాగేందర్ , అబ్దుల్ రెహమాన్ , మెకానిక్ రాము ,రహీం పటేల్, రాఘవరెడ్డి, శంషాద్దీన్ భూత్పూర్ చెన్నయ్య గౌడ్ , పొర్ల నరసింహ, మిస్కిన్ నాగరాజ్, మహమ్మద్ నయుం, గద్వాల రవి ,మొగులప్ప , కృష్ణమూర్తి , అక్కల రాకేష్ ,గార్లపల్లి అశోక్ గౌడ్ ,హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ వినుత , మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్ , సివిల్ ఆస్పత్రి జూనియర్ అసిస్టెంట్ యాదగిరి ,డయాలసిస్ సెంటర్ ఆపరేటర్స్ లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలను సందర్శించి న జిల్లా కలెక్టర్.





నారాయణపేట జిల్లా ప్రతినిధి,భార త్ రిపోర్టర్:- నారాయణపేట మండ లంలో ని అప్పక్ పల్లిసమీపంలో ఉ న్న ప్రభుత్వ మెడికల్ కళాశాలను బుధవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నా యక్ సందర్శించారు. మెడికల్ కళా శాల ఆవరణ లో రూ. 26 కోట్ల వ్య యంతో నిర్మించబోయే నర్సింగ్ కళా శాల కోసం స్థలాన్ని ,అలాగే రూ. 24 కోట్లతో నిర్మించే ఎం సి హెచ్(మదర్ అండ్ చైల్డ్ హెల్త్) సెంటర్ స్థలాన్ని క లెక్టర్ పరిశీలించారు.ఎం సి హెచ్,న ర్సింగ్ కళాశాల నిర్మాణ పనులను వీలైనంత త్వరగా ప్రారంభించాలని టీజీ ఎం ఎస్ ఐ డీ సీ ఈ ఈ రాజేం దర్ను ఆదేశించారు. అనంతరం మె డికల్ కళాశాల,నర్సింగ్ కళాశాల త రగతి గదులకు వెళ్లి,తరగతులనిర్వ హణ ను పర్య వేక్షించారు. నర్సింగ్ వి ద్యార్థినుల తో కలెక్టర్ మాట్లాడా రు. నర్సింగ్ కళాశాలలో ఏమైనా స మస్యలు ఇబ్బందులు ఉన్నాయా? అని విద్యార్థినుల తో వాకబు చేశా రు. కొందరు విద్యార్థినిలు భోజనం సరిగ్గా ఉండటం లేదని కలెక్టర్ దృ ష్టికి తీసుకురాగా స్పందించిన కలె క్టర్ వంట ఏజెన్సీ వాళ్ల తో మాట్లాడి నాణ్యమైన, రుచికరమైన భోజ నాన్ని విద్యార్థినులకు అందించేలా చర్యలు తీసుకోవాలని కళాశాల ప్రి న్సిపల్ కు సూచించారు.మిగతా జి ల్లాలతో పోలిస్తే ఇక్కడ అత్యాధుని క వసతులతో కళాశాల భవనం ఉం దని, ప్రారంభంలో కొంత ఇబ్బందు లు ఉండడం మామూలే నని, కానీ వాటిని అధిగమించేందుకు అధి కా రులు కృషి చేస్తారని,మీరు మాత్రం చదువు పై ఎక్కువ దృష్టి పెట్టాలని కలెక్టర్ విద్యార్థినుల కు సూచించా రు. ఆ తర్వాత మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కిషన్, ప్రొఫె సర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లతో మాట్లా డి కళాశాల నిర్వహణ, ఇంకా ఏమే మి అవసరం అనే అంశాలపై ఆమె చర్చించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల పరి శీలన. :-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఫిబ్రవరి 21 న, నారాయణపేట మండలం అప్పక్ పల్లిగ్రామం లోభూమి పూజ చేసిన ఇందిరమ్మ ఇం టి నిర్మాణ పనులను కలెక్టర్ సిక్తా ప ట్నాయక్ పరిశీలించారు. ఇంటి నిర్మాణ పనులు ఇంకా బేస్ మెంట్ స్థాయిలోనే కొనసాగుతుండగా, ని ర్మాణ పనులను వేగంగా చేయించా లని ఇంటి యజమానినీ, హౌసింగ్ పీ డీ శంకర్ ను ఆమె ఆదేశించారు అలాగే అదేగ్రామంలో నిర్మిస్తున్న మ రో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనుల ను కూడా కలెక్టర్ పరిశీలించి, తొంద రగా పూర్తి చేయాలని సూచించారు. చివరగా కలెక్టర్ సింగారంచౌరస్తాలో జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యం లో నడుస్తున్న పెట్రోల్ బంక్ ను పరి శీలించి,రోజుకు ఎన్ని లీటర్ల పెట్రోల్, డీజిల్, విక్రయం జరుగు తుందని ? సిబ్బంది జీతాలు పోగా,నెలకు ఎం త లాభం వస్తుందనీ,జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు చంద్రకళను అడిగి తెలుసుకున్నారు.పెట్రోల్ బం క్ ఆర్థిక లావాదేవీల రికార్డులను క లెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలోడి ఆర్డీవో మొగులప్ప డి జి ఎం ఎస్ ఐ డి సి డి. ఈ కృష్ణ మూర్తి, ఏ.ఈ. సాయి మురారి, ఎం పీడీవో సుదర్శన్ తదితరులు పాల్గొ న్నారు.

## సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా91మొ బైల్ ఫోన్లు రికవరి.



నారాయణపేట జిల్లా ప్రతినిధి,భార త్ రిపోర్టర్:- మొబైల్ ఫోన్ పోయిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లో కానీ సీ ఈ ఐ ఆర్(సెంట్రల్ఎక్విప్మెం ట్ ఐడెంటిటీ రిజిస్టర్) వెబ్ పోర్టల్ లో కానీ ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ. యోగేష్ గౌతమ్ తెలిపారు. బుధవారం జిల్లా ఎస్పీ. కార్యాల యంలోని కాన్ఫరెన్స్ హాల్లో నందు పత్రికా సమావేశం ఏర్పాటు చేసి గత రెండు నెలల్లో జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధి లో మొ బైల్ ఫోన్లు పోగొట్టుకున్న 91మంది బాధితుల మొబైల్ ఫోన్లను కనిపెట్టి జిల్లా ఎస్పీ.చేతుల మీదుగ అం దజేయడం జరిగింది.ఈ సందర్భం గా ఎస్పీ.మాట్లాడుతూ... నూతన టెక్నాలజీ ఆధారం గా నారాయణ పేట జిల్లాపరిధిలో మొత్తం 91 మొ బైల్ ఫోన్లను రికవరీ చేయడం జరి గింది



వాటి విలువ సుమారు15 ల క్షల రూపాయలు ఉంటుందని తెలి పారు. మొబైల్ ఫోన్లను బాధితుల కు ఈరోజు అప్పగించడం జరిగింది. మొబైల్ దొంగతనం చేసిన వ్యక్తుల పై కేసులు నమోదుచేయాలన ఎస్పీ పోలీసు అధికారుల కు తెలిపారు. ప్రజలు ఎవరు పాత మొబైల్ ఫోన్ల ను కొనరాదని, చోరీ అయిన మొబై ల్ ఫోన్లను కొనడం అమ్మడం నేరమ ని ఎస్పి.తెలిపారు. మొబైల్ ఫోన్లను జాగ్రత్తగా ఉంచుకోవాలని నేరస్తులు దొంగలించిన మొబైల్ ఫోన్లనుదుర్వి నియోగం చేసే అవకాశంఉన్నందున అప్రమత్తంగా ఉంటూవెంటనే సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో ఫిర్యాదునమోదు చేయాలని తెలిపారు.మొత్తం 91ఫో న్ లను నూతన టెక్నాలజీ సాయం తో ఐటి కోర్ పోలీసులు ట్రేస్ చేసి ప ట్టుకోవడం జరిగింది. అందుకు ఐటి కోర్ టీమ్ ను ఎస్పీ. అభినందించా రు. ఈ కార్యక్రమం లో అదనపు ఎ స్పీ. రియాజ్ హుల్ హక్,ఎస్ ఐ.లు సునీత, రమేష్, నరేష, పోలీసు సి బ్బంది, మొబైల్ తీసుకున్న వారు, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేసిన

# మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ / భారత్ రిపోర్టర్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన రాక్షల్కర్ స్వప్న తమ్మాలి 15 వేల రూపాయలు నర్సింహా 60 వేల రూపాయలు మహేష్ గౌడ్ 60 వేలు రూపాయలు చెక్కులు అందజేశారుఅనంతరం పలు సమస్యలతో వచ్చిన నియోజకవర్గం ప్రజలను కలిసి ఆహ్వానాలు,వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారుఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. సిఎం సహాయనిధి పేద వారికి వరంగా మారిందాన్నారు..తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క సామాన్యుడికి సంక్షేమ ఫలాలు అందించడమే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం అన్నారుప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమనికి, అభివృద్ధికి కట్టుబడి ఉంది అన్నారుఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళ సంఘాలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

## శిక్షణ లో నేర్చుకున్న అంశాలను పాఠశాలల్లో అమలు పరచాలి. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.



నారాయణపేట జిల్లా ప్రతినిధి,భార త్ రిపోర్టర్:- సమగ్ర శిక్ష ఆధ్వర్యం లో జిల్లాకేంద్రంలో బాలికల సాంఘి క సంక్షేమ పాఠశాలలోనిర్వహిస్తున్న ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం జిల్లా కలె క్టర్ సందర్శించారు.వృత్తి నైపుణ్యా లు మెరుగుపరచుకోవడానికి విద్యా ర్థులకు అర్థమయ్యేలాసులభకరమై న బోధనా విధానాలు అమలు పర చడానికి ఈ వృత్యంతర శిక్షణను స ద్వినియోగం చేసుకోవాలని, నూత న విద్యా సంవత్సరం లో మరింత పుష్టి కలిగిన వృత్తి నైపుణ్యాలను సొంతం చేసుకోవాలని అన్నారు.స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయుల నుద్దేశించి మాట్లాడుతూ..ప్రత్యేక అ వసరాలు కలిగిన పిల్లల పట్ల సాధా రణ ఉపాధ్యాయులకు అవగాహన కల్పించాలని ఆయా విద్యార్థులకు అంతే అన్ని సోలాభ్యాలను అందిం చేందుకుగాను నిబద్ధత తో పనిచే యాలని కోరారు.ఉర్దూ మాధ్యమ ఉపాధ్యాయులతో ముచ్చటిస్తూ, గతంలో



అమలు పరిచిన రోషిణి (వెలుగు::అభ్యాసమిత్ర) వర్క్ పు స్తకాలను జిల్లా వ్యాప్తంగామరోమా రు సంసిద్ధత కార్యక్రమంలో భాగం గా అమలుపరిస్తే విద్యార్థుల సామ ర్థ్యాలు తప్పనిసరిగా మెరుగవుతా యని ఉపాధ్యాయులు కోరగా దాని కి కలెక్టర్ తను పూర్తిగా సహకరిస్తా నని తప్పనిసరిగా అటువంటి వర్క్ బుక్ లను వెంటనే వినియోగంలోకి తెచ్చేలా, ప్రింట్, డిస్ట్రిబ్యూట్ చేసే లా చర్యలు తీసుకోవాలని డీ ఈ ఓ ని ఆదేశించారు.ఈ శిక్షణకార్యక్రమా లు శాఖపరమైన పనితీరు మెరుగు పరచుకోవడంతోపాటు విద్యార్థుల అవగాహన నేర్చుకునే సామర్థ్యాల ను మరింత సులభతరం చేసేలా బోధన విధానాలు నేర్చుకునేందుకు ఉపయోగపడతాయని అన్నారు.శిక్షణలో అనుపస్థితి అయిన వారిని వెంటనే హాజరు కావాల్సిందిగా అదేశిస్తూ,తగు చర్యలు చేపట్టమని డీ ఈ ఓ ను ఆదేశించారు.వెంట డిఇఓ గోవిందరాజు కోర్స్ కోఆర్డినే టర్ మహమ్మద్ సిరాజుద్దీన్ సీని యర్ డైట్ లెక్చరర్ ఏ ఎమ్ ఓ వి ద్యా సాగర్ ఉన్నారు.

## ఈనెల 28న వనపర్తిలో జనభేరి బహిరంగ సభ

### బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో పోస్టర్ ఆవిష్కరించిన రాష్ట్రచైర్మన్ నాయకులు

### ప్రజా సమస్యల పరిష్కారం హక్కుల సాధనే మా లక్ష్యం

### బీసీ పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్




వనపర్తి జిల్లా ప్రతినిధి (భారత్ రిపోర్టర్):వనపర్తి జిల్లాలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారం... హక్కుల సాధనకై ఈనెల 28 న వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో "జనభేరి" పేరుతో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ వెల్లడించారు. ఈ సందర్భంగా బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో జనభేరి బహిరంగ సభ



గోడపత్రికను ఆవిష్కరించి రాచాల మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నామని, గత ప్రభుత్వంలో ఎన్నో అక్రమ కేసులు పెట్టినా కూడా వాటిని ధైర్యంగా ఎదుర్కొని అనేక ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేశామన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ఇటీవల వనపర్తి జిల్లాలో చేపట్టిన మార్నింగ్ వాక్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు.వనపర్తి జిల్లాలోని అన్ని మండలాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలు జనభేరి సభలో ప్రస్తావిస్తామన్నారుసమగ్ర కుల గణన చేపట్టి,బీసీ రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి, కేంద్రానికి పంపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి జనభేరి సభలో కృతజ్ఞతలు తెలుపుతామన్నారు.జనభేరి సభలో ప్రముఖ జానపద కళాకారులు జంగిరెడ్డి జానులహరి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కావున పార్టీలు, మతాలు, కులాలకతీతంగా ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి సలహాదారు బడేసాబ్, రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగ యాదవ్, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చింతపల్లి సతీష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గోటూరి రవీందర్,వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు గూడుషా, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రేనట్ల మల్లేష్, చేవెళ్ల నియోజకవర్గ అధ్యక్షులు ముత్యాల వినోద్ సాగర్, మదనాపూర్ మండల కన్వీనర్ నరసింహ యాదవ్,దేవరకొండ నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టపల్లి అనిల్, చెలిమిల్ల రామన్ గౌడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన

### రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి





(భారత్ రిపోర్టర్):గోపాల్ పేట్ మండల్ కేంద్రంలో పద్మావతి గార్డెన్స్ లో గోపాల్ రెడ్డి కూతురు వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన వధూవరులకు అక్షింతలు వేసి నిండు నూరేళ్లు పిల్లాపాపలతో చల్లగా ఉండాలని ఆశీర్వదించారుకందిరీగ తాండ కు చెందిన లోక్య నాయక్ కుమారుని వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. రవి నాయక్ జయశ్రీ లకు అక్షింతలు వేసి నిండు నూరేళ్లు పిల్ల పాపలతో చల్లగా ఉండాలని ఆశీర్వదించారు

## మే 31న జి.ఒ నెంబర్ 3 పునరుద్ధరణ కొరకు భద్రాచలం ఐటీడీఏ ముట్టడి. గొండ్వాన సంక్షేమ పరిషత్ నిరుద్యోగులకు పిలుపు.



వాజేడు ప్రతినిధి భారత్ రిపోర్టర్ ): ఆంధ్ర ప్రదేశ్ లో జీవో నెంబర్ 3 పై పునరుద్ధరణ అంశమై వెంకటాపురం కేంద్రంలో బుధవారం నాడు గొండ్వాన సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా పూనెం ప్రతాప్ దొర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి మాట్లాడుతూ. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2000 సంవత్సరంలో షెడ్యూల్ ఏరియాలో స్థానిక రిజర్వేషన్ జీవో నెంబర్ 3 రిజర్వేషన్ కోట ద్వారా ఆదిమ జాతుల నిరుద్యోగులకు 60 వేల ఉద్యోగాలు 29 శాఖలలో భర్తీ అయినాయి, అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ హాయంలో ఆదిమ జాతుల జీవన విధానాన్ని దృష్టిలో పెట్టుకొని మరియు షెడ్యూల్ ఏరియా రిజర్వేషన్లను పరిగణలోకి తీసుకొని ఆదివాసి నిరుద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించడం జరిగిందని అన్నారు. రాష్ట్రాల పునర్విభజనలో భాగంగా షెడ్యూల్ ఏరియా ప్రాంతాన్ని చిన్నాభిన్నంగా గురిచేసి, ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయానికి గురి చేశారు. అని అన్నారు, ఆంధ్ర ప్రభుత్వం జీవో నెంబర్ 3 ని పునరుద్ధరణ కోసం ఆంధ్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ప్రత్యేక దృష్టి సారించి గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో ప్రత్యేక చొరవ తీసుకొని చర్చించి పూర్తి న్యాయం చేకూరుస్తానని ఒక ప్రకటన ద్వారా ఆదివాసి నిరుద్యోగులకు భరోసా కల్పించారు. అలాగే తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు కూడా తెలంగాణ ప్రాంత షెడ్యూల్ ఏరియా ఆదివాసి నిరుద్యోగులకు ఆంధ్ర ముఖ్యమంత్రి తరహాలో ప్రత్యేక దృష్టి సారించి తెలంగాణ ఆదివాసి నిరుద్యోగులకు జీవో నెంబర్ 3 కొరకు తెలంగాణ ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని కొరకు పూనుకోవాలని విజ్ఞప్తి చేశారు. గతంలో ఏజెన్సీ ప్రత్యేక డీఎస్సీ రిక్రూట్మెంట్ జరిగేది ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాల కాలంలో ఆదివాసి ఉద్యోగ కల్పన ఏర్పాటు విషయంలో తెలంగాణ ప్రభుత్వం తీవ్రమైన అన్యాయం గురిచేసిందని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వంలో ఉన్న ఆదివాసి ఎమ్మెల్యేలు తో ట్రైబల్ అడ్వైజర్ కమిటీ ఏర్పాటు,చేసి జీవో నెంబర్ 3 పై అసెంబ్లీలో తీర్మానం చేసి ముఖ్యమంత్రిపై ఒత్తిడి తీసుకురావాలని, తద్వారా చట్ట రూపం కల్పించి ఏజెన్సీ డీఎస్సీ ఏర్పాటులో శ్రద్ధ వహించాలని లేని పక్షంలో స్థానిక సంస్థల ఎన్నికలలో ఆదివాసి ఎమ్మెల్యేలు గూడేలాలకు ఓటు కోసం వస్తే ఆదివాసి నిరుద్యోగులు తిరుగుబాటు చేస్తారని అన్నారు. అలాగే మే 31 వ తారీఖున జరిగే భద్రాచలం ఐటిడిఏ ముట్టడిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసులు పర్శిక బాబురావు,పూనెం విజయ్,సభక రాజు,కృష్ణార్జురావు,ఏడుకొండలు,పాల్గొన్నారు.

## వాజేడు హాస్పిటల్ ఆకస్మిక తనిఖీ



వాజేడు ప్రతినిధి (భారత్ రిపోర్టర్) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను డ్యూపుటి డి ఎం ఎచ్ ఒ డి అర్ క్రాంతి కుమార్ వైద్యశాలను తనిఖీ చేయడం జరిగింది అటెండెన్స్ రిజిస్టర్డ్ పరిశీలించారు సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డెలివరీస్ ఎక్కువ కావాలని సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశాలు జారీ చేశారు పెనుగోలు గ్రామంలోని ఆశా కార్యకర్త ఉయిక సమ్మక్క మృతి చెందిన కారణంగా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు డిప్యూటీ డి.ఎం.ఎచ్.ఒ క్రాంతి కుమార్ గారిచేతుల మీదగా డాక్టర్ మహేందర్ ,డాక్టర్ మధుకర్ ఆధ్వర్యం లో ఆశా కార్యకర్తకు ఆర్థిక సహాయం జిల్లాలోని వైద్య సిబ్బంది అందరూ కలిసి సహాయ సహకారాలతో 35400 రూపాయలు అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్ ఐ టి డి ఎ ఎటునాగారం డిప్యూటీ డిఎంహెచ్వో గారు డాక్టర్ క్రాంతి కుమార్ గారు, వాజేడు వైద్యాధికారులు డాక్టర్ మహేందర్ గారు డాక్టర్ మధుకర్ గారు పల్లె దావకాన డాక్టర్ గ్యనస గారు ఎచ్ ఈ ఒ వేణుగోపాలకృష్ణ, ఎచ్ ఎస్ కోటి రెడ్డి గారు,ఎచ్ వి వెంకటరమణ ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## : బి ఆర్ ఎస్ కార్యకర్త కూతురు వివాహానికి హాజరైన రాజుల ఆసి రెడ్డి



మక్తల్ నియోజకవర్గం ప్రతినిధి (భారత్ రిపోర్టర్): నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం లోని గూడేబల్లూరు గ్రామానికి చెందిన బుడంబోళ్ల కూతురు వివాహానికి శ్రీ గట్టు తిమ్మప్ప దేవాలయం మాధ్వార్ లో హాజరై వధూవరులను ఆశీర్వదించిన భారత రాష్ట్ర సమితి నియోజకవర్గం నేత రాజుల ఆశి రెడ్డి, మద్వార్ మాజీ ఎంపిటిసి సంతోష్ రెడ్డి, నరసింహులు నాయుడు, మాధ్వార్ తిమ్మప్ప, బుడ్డ మొల్లరాము, మహేష్, తదితరులు పాల్గొన్నారు


## ఆర్టీఐ చట్టం

## సామాన్యుల చేతిలో శక్తివంతమైన వజ్రాయుధం లాంటిది

### ప్రతి సామాన్యుడు ఈ చట్టాన్ని అవగాహన చేసుకుని జాగ్రతగా మసులు కోవాలి

### ఆర్టీఐ ఫోరం వనపర్తి జిల్లా సహయ కార్యదర్శి బాజా శేఖర్





RIGHT TO INFORMATION ACT ACTIVIST'S FORUM
TELANGANA STATE
(Regd.No:671/2024)

తేదీ: 14-05-2025

నియామక పత్రం

సమాచార హక్కు చట్టం ఆక్టీవిస్ట్ ఫోరం సంస్థ నందు శ్రీ/శ్రీమతి బాజ శేఖర్ తండ్రి కృష్ణయ్య అనే వారిని జిల్లా సహాయకార్యదర్శి- వనపర్తి హోదాలో నియమించనైనది.ఈ రోజు నుండి సంస్థ నియమనిబంధనల ప్రకారం, క్రమశిక్షణతో సంస్థ నందు భాద్యతలు చేపడుతూ,ఒక వేళ క్రమశిక్షణలు ఉల్లంఘించినచో సంస్థ నియమనిబంధనల ప్రకారం మీ పైన చర్యలు తీసుకొని పదవి నుండి తొలగించబడును.

పేరు : బాజ శేఖర్
హోదా : జిల్లా సహాయ కార్యదర్శి-వనపర్తి
గ్రామం : 6-18, చిలకటోనిపల్లి
మండలం : పెద్ద మందడి
జిల్లా : వనపర్తి జిల్లా
పిన్‌కోడ్ : 509382
ఫోన్ నెంబర్ : 9177104085

Bathula Ganesh
రాష్ట్ర అధ్యక్షులు

వనపర్తి జిల్లా ప్రతినిధి (భారత్ రిపోర్టర్):ఆర్టీఐ ఫోరమ్ వనపర్తి జిల్లా సహాయ కార్యదర్శిగా బాజ శేఖర్ ను ఎన్నికచెసినియామక ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్వనపర్తి జిల్లా ప్రతినిధి భారత్ న్యూస్ 14 మే బుధవారంఆర్టీఐ సామాన్యుల చేతిలో ఒక శక్తివంతమైన వజ్రాయుధం లాంటిదని జిల్లా సహాయ కార్యదర్శి బాజ శేఖర్ అన్నారు. సమాచార హక్కు చట్టం యాక్టీవిస్ ఫోరమ్ వనపర్తి జిల్లా సహాయ కార్యదర్శిగా బాజ శేఖర్ నియమితులయ్యారు. ఈ మేరకు వనపర్తి జిల్లా అధ్యక్షులు జి.రవికుమార్ అధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైయినా బాజ శేఖర్ మాట్లాడుతూ... సామాన్యుడి చేతిలో వజ్రాయుధమైన సమాచార హక్కు చట్టంపై యువత అవగాహన పెంచుకోవాలని తెలిపారు. ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలుకు కృషి చేస్తానని, ఆర్టీఐ పై అవగాహన కార్యక్రమాలు చేపడతానని, సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. స"హా చట్టం విషయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. సహ చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారితనం సాధ్యమన్నారు. తన పైన ఉన్న నమ్మకంతో తనకు బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షునికి జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.యువత విధిగా ఈ చట్టంపై అవగాహన పెంచుకుని గ్రామీణులను చైతన్యం చేయాలని కోరారు.

## వడ్ల కొనుగోలులో రైస్ మిల్లర్లకు దోచిపెడుతున్న ప్రభుత్వం.

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు.

### గీతా కార్మిక సంఘం జిల్లా నాయకులు రామచంద్రయ్య గౌడ్.



వీపనగండ్ల (భారత్ రిపోర్టర్): మండల పరిధిలోని తూముకుంట గ్రామ ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు రామచంద్రయ్య గౌడు సిఐటి నాయకులు బాలకృష్ణ చారి బుధవారం రోజు సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రబీ సీజన్లో రైతులు పండించిన వడ్లను ఐకెపి కేంద్రాల ద్వారా మరియు సహకార సంఘాల ద్వారా వడ్లు కొనుగోలు చేసి జిల్లాలో ఉన్న రైస్ మిల్లర్లకు ఏమాత్రం తాలు లేకుండా పెట్టాలని ప్రభుత్వ మే నిబంధనలు పెట్టి రైతులను దోపిడీ చేసి రైస్ మిల్లర్ల యొక్క కడుపులో నింపే విధంగా ఈరోజు ప్రభుత్వం వ్యవహరిస్తా ఉంది అని వారు అన్నారు.వరి ధాన్యంలో తాలుశాతం ఉందని చెప్పి మినిమం తాలు శాతాన్ని కూడా మొత్తం లెక్కలో తాలు లెక్కన ఒక బ్యాగుకు ఒక కేజీ నుంచి మూడు కేజీల వరకు తాలు పేరు చెప్పి తీయడం, ఆ తాలును ఆ రైస్ మిల్లర్లు కేజీ కి 60 పైసలు చొప్పున అమ్ముకోవడం జరుగుతుంది.రైతులతో ఉచితంగా తాలు పేరు చెప్పి ఉచితంగా తీసుకోవడం జరుగుతుంది. రైస్ మిల్లులకు అప్పజెప్పిన తర్వాత రైస్ మిల్లర్లు ఆ తాలును పొట్టుతో అమ్ముకోవడం జరుగుతుంది. ఈరోజు ప్రభుత్వం రైతులను దోపిడీ చేసి రైస్ మిల్లర్ల కడుపు నింపే విధంగా వ్యవహరిస్తా ఉంది అన్నారు. కాబట్టి గతం మాదిరిగానే తాలు ఇతరత్రా ఎలాంటి నిబంధన లేకుండా యధావిధిగా కొనుగోలు చేయాలి ప్రతి గ్రామానికి లారీలను కొరత లేకుండా పంపాలి అని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు

## గుస్సాడీ నృత్య ప్రదర్శనలతో కళాకారుల స్వాగతం





ములుగు: ప్రతినిధి (భారత్ రిపోర్టర్):ములుగు జిల్లా రామ ఆలయనికి ప్రపంచ సుందరిమణులు చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర ఎస్పీ శబరిష జిల్లా అధికారులు టూరిజం శాఖ అధికారులు ప్రపంచ సుందరి మహిళలకు ఘన స్వాగతం పలికారు. గుస్సాడీ నృత్య ప్రదర్శన ఒగ్గుడోలు ప్రదర్శన ద్వారా కళాకారులు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలోకి చేరుకున్న సుందరిమణులు ఎవరికి వారే స్వయంగా కాళ్లు కడుక్కొని పూజలు చేసేందుకు ఆలయంలోకి వెళ్లారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు సిబ్బంది వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత చరిత్ర ఆలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పురాతన ఆలయం రామప్ప ఆలయాన్ని తిలకించి మంత్రముగ్ధులయ్యారు. ఆలయ తీరుతన్నులను తనివి తీర తిలకించి ఫిదా అయ్యారు.

## రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అకాల వర్షాలకు తడిసిన

### ప్రతి గింజను ప్రభుత్వంమే కొనుగోలు చేస్తుంది మంత్రి సీతక్క



ములుగు: ప్రతినిధి (భారత్ రిపోర్టర్):ములుగు జిల్లా ఏటూరునగరం మండలం గోగుపల్లి గ్రామంలో నిన్న రాత్రి కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణనీటి సరఫరా శాఖ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూతడిసిన ధాన్యాన్నీ కూడా ప్రభుత్వంమే కొనుగోలు చేస్తుందిఆరుగాలం కష్టం చేసి రైతులు పండించిన వరి ధాన్యం అకాల వర్షాలకు తడిసిన ముద్ద కావడం తో రైతులు ఆందోళన చెందుతున్నారు ఈ



నేపథ్యంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందిపంట నష్ట పరిహారం ఎంతైనా ప్రభుత్వంమే చెల్లిస్తుంది....నేరుగా రైతుల ఖాతాలో జమ చేస్తుందిజిల్లా వ్యవసాయ శాఖ అధికారులు ఇంకా ఎక్కడెక్కడ వరి ధాన్యం ఉన్న యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారుఈ కార్యక్రమములో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గోడం నగేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన.

### ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్



ములుగు ప్రతినిధి (భారత్ రిపోర్టర్)ములుగు జిల్లాకు చెందిన భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ గారిని మర్యాద పూర్వకంగా హైదరాబాద్ లోని ప్రభుత్వ నివాసంలో కలిసి శాలువతో సన్మానించడం జరిగింది. తదనంతరం పార్లమెంట్ సభ్యులతో మాట్లాడుతూ ములుగు నియోజకవర్గ నికి సంబంధించిన సమస్యలు వివరించడం జరిగింది. ఐటిఐ టు నాగారం సంబంధించిన నిధులు ఆదివాసులకు అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారుగిరిజన ప్రాంతాలలో ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ నికి తెలియచెయ్యాలని సూచించారు. విద్య వైద్యం న్యాయం గిరిజన ఆదివాసి ప్రజలందరికీ అదేవిదంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు కాంగ్రెస్ ప్రభుత్వం ట్రైబల్ డిక్లరేషన్ను అమలు చేసే విధంగా భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకాలు చేసి ఎప్పటికప్పుడు ప్రభుత్వాన్ని ఎండబెట్టాలని అన్నారు. భారతీయ జనతా పార్టీని



బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉండి పార్టీకి కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో విష్ణు వర్ధన్ ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు .

భారత్ BHARATH REPORTER RNI.APTEL/16364/2023 జాతీయ తెలుగు దినపత్రిక



### రైతులంతా అగచాట్లు పడుతుంటే...అందాల పోటీలపై

# రాష్ట్ర సర్కార్ శ్రద్ధ చూపడం సిగ్గుచేటు సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డిమాజీ మంత్రి



వనపర్తి జిల్లా ప్రతినిధి (భారత్ రిపోర్టర్):రాష్ట్రం లో వడ్ల కొనుగోలు విషయం లో రైతులు పడుతున్న ఇబ్బందులపై ఈరోజు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి గారు ఘాటుగా స్పందించారురైతులంతా ఆగచాట్లకు గురైతుంటే రాష్ట్ర సర్కార్ అందాల పోటీలపై శ్రద్ద పెడుతుంది చాలా బాధపడేటువంటి విషయంరైతులకు సర్కార్ ఇచ్చిన అనేక హామీల మాట నిలబెట్టుకోవడం లో విఫలం అయినా కష్టపడి పంట సాగు చేశారుచివరకు కొనే దగ్గర రైతంగాం అనేక రకాల అవస్థలకు గురవుతున్నారుకొనుగోలు విషయం లో ప్రతిరోజు రైతులు ధర్నా చేస్తున్నారు రోడ్లపైకి వస్తున్నారురాజకీయ పార్టీలు చేస్తున్నవి కావు... స్వచ్ఛందంగా రోడ్ల మీదకు వచ్చి ధర్నా చేస్తున్నారుపండించిన పంటకొంటాం అన్న సర్కార్ ఎందుకు కొనట్లేదాని రైతులు ప్రశ్నిస్తున్నారుకొనుగోలు కేంద్రాల దగ్గర పడిగాపులు ఎందుకు కాయల్సి వస్తుందిధాన్యం కాంట వేయడానికి... వేసిన దానిని మిల్లులకు తరలించడానికి రోజుల తరబడి సమయం పడుతుందిపది హేను నుండి ఇరవై రోజులు ప్రాసెస్ కంప్లీట్ కావడానికి సమయం పడుతుందితీవ్రమైన ఎండలు ఉన్నాయి.. ఎందుకు సర్కార్ ఇంత వైఫల్యం చెందుతుంది.. ఏం జరుగుతుంది అసలుకొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు తరలించడం లో ట్రాన్స్పోర్ట్ చాలా కీలకంబి ఆర్ ఎస్ హాయం లో ట్రాన్స్ పోర్ట్ టెండర్ లు పారదర్శకంగా నిర్వహించాము.వాళ్ళు వాహనాలు సకాలంలో పంపించకపోతే టెండర్ రద్దు చేసేవాళ్ళంట్రాన్స్పోర్ట్ టెండర్ లు వారికి అర్హత లేకున్నా.. వాహనాలు లేకున్నా కాంగ్రెస్ కార్యకర్తలకు కట్టబెట్టారుఅందుకే ట్రాన్స్పోర్ట్ వ్యవస్థ కుప్పకూలింది గన్ని బ్యాగ్ ల సరఫరా సరిగా లేదు కొత్తవి ఇవ్వట్లేదుకిందమీద పడి మిల్లులకు ధాన్యం వెళితే తరుగు తీస్తున్నారుమిల్లర్లు చెప్పి మరీ తరుగు తీస్తున్నారు వారి మీద ప్రభుత్వానికి నియంత్రణ లేదు ప్రత్యక్షంగా దోపిడీ. జరుగుతుందివడగళ్ళ వాన పడి పంట నష్టపోతే పరిహారం లేదు..అకాల వర్షానికి ధాన్యం తడిసి కొట్టుకుపోతుందిదీనికి బాధ్యత ఎవరు వహించాలి సర్కార్ కి చీమ కుట్టినట్లు అయినా ఉన్నదా!రైతులు ఇన్ని రకాల ఇబ్బందులు పడుతుంటే మీరు అందాల పోటిల్లో నిమగ్నం అయి వుంటారా?మంత్రులు రైతుల ఇబ్బందుల పైన ఒక్కనాడైన సమీక్షించినా దాఖలాలు లేవు హెలికాప్టర్ లో తిరుగుతున్న మంత్రులు రైతుల దగ్గరికి కార్లల్లో కూడ వెళ్లట్లేదురైతుల ఇబ్బందులు కన్పించడం లేదాఇదెక్కడి దుర్మార్గం ఇదెక్కడి అన్యాయం అని రైతులు గగ్గోలు పెడుతున్నారు. కాంగ్రెస్ కు ఓటు వేసి పాపం చేశామని రైతులు చెంపలు వేసుకుంటూప్రభుత్వాన్ని దుర్భాషలాడుతున్నారుతక్షణమే తడిసి కొట్టుకుపోయిన ధాన్యంకు రైతంగానికి పరిహారం చెల్లించాలి అని మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు


# ఆర్టీఐ చట్టం సామాన్యుల చేతిలో శక్తివంతమైన వజ్రాయుధం లాంటిది

### ప్రతి సామాన్యుడు ఈ చట్టాన్ని అవగాహన చేసుకుని జాగ్రతగా మసులు కోవాలి

### ఆర్టీఐ ఫోరం వనపర్తి జిల్లా సహాయ కార్యదర్శి బాజా శేఖర్



వనపర్తి జిల్లా ప్రతినిధి (భారత్ రిపోర్టర్):ఆర్టీఐ ఫోరమ్ వనపర్తి జిల్లా సహాయ కార్యదర్శిగా బాజ శేఖర్ ను ఎన్నికచెసినియామక ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్వనపర్తి జిల్లా ప్రతినిధి భారత్ న్యూస్ 14 మే బుధవారంఆర్టీఐ సామాన్యుల చేతిలో ఒక శక్తివంతమైన వజ్రాయుధం లాంటిదని జిల్లా సహాయ కార్యదర్శి బాజ శేఖర్ అన్నారు. సమాచార హక్కు చట్టం యాక్టీవిస్ ఫోరమ్ వనపర్తి జిల్లా సహాయ కార్యదర్శిగా బాజ శేఖర్ నియమితులయ్యారు. ఈ మేరకు వనపర్తి జిల్లా అధ్యక్షులు జి.రవికుమార్ అధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైయినా బాజ శేఖర్ మాట్లాడుతూ... సామాన్యుడి చేతిలో వజ్రాయుధమైన సమాచార హక్కు చట్టంపై యువత అవగాహన పెంచుకోవాలని తెలిపారు. ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలుకు కృషి చేస్తానని, ఆర్టీఐ పై అవగాహన కార్యక్రమాలు చేపడతానని, సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. స"హ చట్టం విషయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. సహ చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారితనం సాధ్యమన్నారు. తన పైన ఉన్న నమ్మకంతో తనకు బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షునికి జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.యువత విధిగా ఈ చట్టంపై అవగాహన పెంచుకుని గ్రామీణులను చైతన్యం చేయాలని కోరారు.


RIGHT TO INFORMATION ACT ACTIVIST'S FORUM
TELANGANA STATE
(Regd.No:671/2024)

తేదీ: 14-05-2025

నియామక పత్రం

సమాచార హక్కు చట్టం ఆక్టీవిస్ట్స్ ఫోరం సంస్థ నందు శ్రీ/శ్రీమతి బాజ శేఖర్ తండ్రి కృష్ణయ్య అనే వారిని జిల్లా సహాయకార్యదర్శి- వనపర్తి హోదాలో నియమించనైనది.ఈ రోజు నుండి సంస్థ నియమనిబంధనల ప్రకారం, క్రమశిక్షణతో సంస్థ నందు భాద్యతలు చేపడుతూ,ఒక వేళ క్రమశిక్షణలు ఉల్లంఘించినచో సంస్థ నియమనిబంధనల ప్రకారం మీ పైన చర్యలు తీసుకొని పదవి నుండి తొలగించబడును.

పేరు : బాజ శేఖర్
హోదా : జిల్లా సహాయ కార్యదర్శి-వనపర్తి
గ్రామం : 6-18, చిలకటోనిపల్లి
మండలం : పెద్ద మందడి
జిల్లా : వనపర్తి జిల్లా
పిన్‌కోడ్ : 509382
ఫోన్ నెంబర్ : 9177104085

Bathula Ganesh
రాష్ట్ర అధ్యక్షులు

### ఈనెల 28న వనపర్తిలో జనభేరి బహిరంగ సభ

### బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో పోస్టర్ ఆవిష్కరించిన రాష్ట్రచైర్మన్ నాయకులు

ప్రజా సమస్యల పరిష్కారం హక్కుల సాధనే మా లక్ష్యం

బీసీ పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



వనపర్తి జిల్లా ప్రతినిది (భారత్ రిపోర్టర్):వనపర్తి జిల్లాలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారం... హక్కుల సాధనకై ఈనెల 28 న వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో "జనభేరి" పేరుతో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ వెల్లడించారు. ఈ సందర్భంగా బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో జనభేరి బహిరంగ సభ గోడపత్రికను ఆవిష్కరించి రాచాల మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నామని, గత ప్రభుత్వంలో ఎన్నో అక్రమ కేసులు పెట్టినా కూడా వాటిని ధైర్యంగా ఎదుర్కొని అనేక ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేశామన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ఇటీవల వనపర్తి జిల్లాలో చేపట్టిన మార్నింగ్ వాక్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు.వనపర్తి జిల్లాలోని అన్ని మండలాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలు జనభేరి సభలో ప్రస్తావిస్తామన్నారుసమగ్ర కుల గణన చేపట్టి,బీసీ రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి, కేంద్రానికి పంపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి జనభేరి సభలో కృతజ్ఞతలు తెలుపుతామన్నారు.జనభేరి సభలో ప్రముఖ జానపద కళాకారులు జంగిరెడ్డి జానులహరి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కావున పార్టీలు, మతాలు, కులాలకతీతంగా ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి సలహాదారు బడేసాబ్, రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగ యాదవ్, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చింతపల్లి సతీష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గోటూరి రవీందర్,వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు గూడుషా, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రేనట్ల మల్లేష్, చేవెళ్ల నియోజకవర్గ అధ్యక్షులు ముత్యాల వినోద్ సాగర్, మదనాపూర్ మండల కన్వీనర్ నరసింహ యాదవ్,దేవరకొండ నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టపల్లి అనిల్, చెలిమిల్ల రామన్ గౌడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



### కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం

### తరలించేందుకు లారీల సమస్య లేకుండా చూడాలి

# ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లను అదేశించినా అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు




వనపర్తి జిల్లా ప్రతినిధి (భారత్ రిపోర్టర్):బుధవారం అదనపు కలెక్టర్ మదనపూర్ గోదాము, ఆత్మకూరు మండలంలోని ఆరేపల్లి వరి కొనుగోలు కేంద్రం, ఆత్మకూరులో రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు.తూకం చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించడానికి అవసరమైన లారీలు పెట్టడంలో నిర్లక్ష్యం వహిస్తున్న ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లతో అదనపు కలెక్టర్ మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం వేడిన



వెంటనే లారీల్లో ట్రాన్స్పోర్ట్ చేసే విధంగా లారీలు పెట్టాలని ఆదేశించారు. వరి కొనుగోలు కేంద్రాల్లో వచ్చిన వడ్లు తాలు, చెత్త లేకుండా చూసి సరైన తేమ వచ్చిన వెంటనే ధాన్యం తూకం వేయాలని, తూకం వేసిన వడ్లను వెంటనే మిల్లులకు తరలించాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. ఆత్మకూర్ అమర్చింత మండలాల్లో ఎక్కడ కూడా రవాణా సమస్యలు లేకుండా రోజు 4 లారీలు పెట్టాలని ట్రాన్స్పాట్ కాంట్రాక్టర్ ను ఆదేశించారు.అకాల వర్షాలు కురుస్తున్నందున రైతులు తెచ్చిన వడ్లు పాడింకాకుండ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వడ్లపై టార్పాలిన్ కవర్లు కప్పాలని, వడ్లు తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎక్కువ మంది హమాలీలను పెట్టి త్వరగా లోడ్ చేయాలనీ సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం శ్రీ లక్ష్మీ ఆగ్రోటెక్ రైస్ మిల్ ని తనిఖీ చేసారు. మిల్లుకు వచ్చిన ధాన్యం లారీలను త్వరగా అన్లోడే చేసి తిరిగి పంపించాలని మిల్లర్ యజమానిని ఆదేశించారు. తాలు పేరుతో తూకంలో అదనంగా కోతలు విధించరాదని ఆదేశించారు. ఆత్మకూరు తహసిల్దార్ చాంద్ పాషా, ఇతర అధికారులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.


### ఆమాలిక రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ మొదటి వార్షిక సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే






మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి (భారత్ రిపోర్టర్):మక్తల్ నియోజకవర్గం నర్వ మండలం ఉందెకోడ్ గ్రామంలో రైతు వేదికలో అమాలిక రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ వారి మొదటి వార్షిక సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు డా "వాకిటి శ్రీహరిఅనంతరం గౌరవ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ దేశంలో రైతు పండించే పంటను తనకు తానుగా ఏనాడైతే ధరను నిర్ణయిస్తాడో అప్పుడే రైతు బాగుపడినట్లు అని,రైతు ఉన్నతి కోసం బాగు కోసం నేను రైతులకు ఎప్పుడైనా, ఎప్పటికైనా, ఎంతవరకైనా వారి తోడుగా ఉంటానని అన్నారుఎలాంటి స్వార్థం లేకుండా నిస్వార్థంతో రైతుల బాగు కోసం ఏర్పడి పనిచేస్తున్న ఉందెకోడ్ అమాలిక రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ వారికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ ఈ కంపెనీ వారికి నా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటుందని అన్నారుఇట్టి కార్యక్రమంలో జిల్లా అగ్రికల్చర్ అధికారి జాన్ సుధాకర్,తహసీల్దార్ మల్లారెడ్డి, ఎంపిడిఓ, శ్రీనివాస్, అగ్రికల్చర్ ఏవో, అఖిల రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ శ్రీనివాస రెడ్డి, అధికారులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెన్నయ్య సాగర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శరనప్ప , ఎన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ వివేకవర్ధన్ రెడ్డి, బీసం రవి సాగర్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు బద్దిపల్లి రాజారెడ్డి ,యూత్ కాంగ్రెస్ పి అశోక్ గౌడ్, అంజనేయ రెడ్డి, ఉందెకోడ్ గ్రామ పార్టీ అధ్యక్షులు కొండన్న , నాగప్ప, ఉందెకోడ్ ,పాతర్చేడ్,జంగం రెడ్డిపల్లి, రాజ్ పల్లి గ్రామాల రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# విద్యుత్ దోపిడీకి పాల్పడితే కఠిన శిక్ష



ఏలూరు జిల్లా ప్రతినిధి :( భారత్ రిపోర్టర్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, నూజివీడు నియోజకవర్గం, చాట్రాయి మండలంలో సంబంధిత ఎలక్ట్రిసిటీ కార్యాలయము నందు ఇన్స్పెక్షన్ జరిగింది. మండలానికి సంబంధించి 16 గ్రామాలు ఉండగా ఆ గ్రామాలలో ఉన్నటువంటి అగ్రికల్చర్, కోళ్ల ఫారం లు ఇతర విద్యుత్ సౌకర్య దోపిడీ విధానానికి పాల్పడితే కఠిన శిక్ష అనేది తప్పక విధిస్తామని నూజివీడు ఎలక్ట్రిసిటీ సత్యనారాయణ అన్నారు. అదేవిధంగా డిపిఈ ఇన్స్పెక్షన్ గుర్తించడం జరిగింది. గ్రామాల్లో ఉన్నటువంటి ఈ ఇ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. వారికి ఎటువంటి లోటుపాట్లు రాకుండా చూసుకున్నారు. మంచినీరు టి టిఫిన్ మధ్యాహ్నం భోజనం సాయంత్రం స్నాక్స్ వంటివి అందించారు. ఎవరైనా విద్యుత్ దోపిడీకి పాల్పడితే కేసు నమోదు చేసి కఠిన శిక్ష విధిస్తామని ప్రతి ఒక్కరు తెలుసుకోవలసిన విషయం ఇది అని పేర్కొన్నారు.

### కౌతాళం మండలం ఫ్యాషన్ విలేజ్ లో రౌడూరు నడిచాగి మరియు బాపురం ఇంటర్ స్టేట్ చెక్ పోస్టును ఎమ్మిగనూరుడివిజన్ డి.ఎస్.పిఉపేంద్రబాబు మరియు కౌతాళం సీఐఅశోక్ కుమార్ ఆకస్మితంగా తనిఖీ చేశారు.







కౌతాళం మండల భారత్ రిపోర్టర్ మే 14.: ఎమ్మిగనూరు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఉపేంద్రబాబు మరియు కౌతాళంసీఐ అశోక్ కుమార్ మరియు పోలీస్, సిబ్బంది ఎస్ డి పి ఓ వెంట రౌడూరు గ్రామము మరియు నదిచాగి గ్రామాల ఫ్యాక్షన్ పికెట్లను మరియు బాపురం ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులను ఎస్ డి పి ఓ.తనిఖీ చేసి సిబ్బందికు తగిన సూచనలు ఇవ్వడం అయినది. నదిచాగి గ్రామంలో పబ్లిక్ మీటింగ్ పెట్టి నేను సైబర్ అవేర్నెస్, పబ్లిక్ సేఫ్టీ అవేర్నెస్ , ఉమెన్స్ అవేర్నెస్ మరియు రోడ్ సేఫ్టీ అవేర్నెస్ ల గురించి అవగాహన కల్పించినారు.మరియు ఫ్యాషన్ గ్రామంలో ఎటువంటి ఎవరు ఆవేశం లేకుండా మీరంతా అన్నదమ్ముల మాదిరిగా ఉండాలని గ్రామంలో ఎటువంటి చెడు అలవాటులు పడకుండా ప్రశాంతంగా జీవించాలి అని చట్టం ఎవరికి చుట్టం కాదు అనితన పని తాను చేసుకొని పోతుంది అని గ్రామ ప్రజలకు వివరించారుఈ కార్యక్రమం లో కౌతాళంసీఐ పోలీస్. సిబ్బంది పాల్గొన్నారు.

### ఫిర్యాదుదారులతో పోలీస్ సిబ్బంది మర్యాదపూర్వకంగా మెలగాలి

సమయపాలనా పాటిస్తూ క్రమశిక్షణ, నీతి నిజాయితితో విధులు నిర్వర్తించాలి

జిల్లా పోలీసు సిబ్బందికి అవగాహనా నిర్వహించిన జిల్లా ఎస్పీ



వనపర్తి జిల్లా (భారత్ రిపోర్టర్):పోలీస్ కార్యాలయంలోని సమావేశ భవనంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ జిల్లాలో వివిధ పోలీస్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుళ్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధుల్లో ఉన్న సమయంలో క్రమశిక్షణతో సమయపాలన పాటిస్తూ, విధులు మంచి టర్న్ అవుట్ తో అప్పగించిన విధులు గర్వంగా నిబద్ధతతో నిర్వహించమన్నారు. క్రమశిక్షణతో సమయపాలన పాటిస్తూ అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని వివరించారు. విధులు పరంగా ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. నీతి,నిజాయితీతో పనిచేసే వారికి పోలీస్ శాఖలో ఎల్లప్పుడూ ప్రత్యేక గుర్తింపు ఉంటుందని అన్నారు. ఏదైనా పిర్యాదు వస్తే వారిని ఎక్కువసేపు వెయిట్ చేయించకుండా వారి బాధలను తెలుసుకొని వారి దగ్గర నుండి సమాచారం తీసుకుని వారి ఫోన్ నెంబర్ ని కూడా తీసుకొని ఎస్సై లేనియెడల వారిని తక్షణమే పంపాలని



తెలిజేసారు. వచ్చిన ప్రతి పిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడటం ద్వారా చిన్న సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. పోలీస్టేషన్కు వచ్చే పిర్యాదుల ద్వారా ఇన్ఫర్మేషన్ సిస్టం ను డెవలప్ చేసుకోవాలని తెలియజేసారు.వనపర్తి పోలీస్ మీ పోలీస్ అనే నినాదంతో ప్రతి మాటలోనూ ప్రతి పనిలోనూ ప్రతి అడుగులోను మన పోలీస్ సిబ్బంది చూపించాలని అన్నారు అసాంఘిక చట్ట వ్యతిరేక పనులు చేసే వారిపైన చట్ట పరమైన మరియు శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేసారు. ప్రజలతో మరియు గ్రామ పెద్దమనుసులతో దగ్గరయ్యి గ్రామాల్లో జరిగే అసాంఘిక కార్యకలాపాలపై సమాచారాన్ని సేకరించాలని సూచించారు. పెట్రోలింగ్ రాత్రిపూట ఎక్కువగా చేస్తూ దొంగతనాలు జరుగకుండా చూడాలన్నారు. పాత నేరస్తులను యొక్క పనులపై ఒక కంట కనిపెడుతూ ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. మైనర్ డ్రైవింగ్ మీద స్పెషల్ చేపట్టి సోమవారం.వారి తల్లిదండ్రులకు మరియు వాహన యజమానులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మనం డిసిఆర్బి డి ఎస్పీ, ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, వనపర్తి సీఐ, కృష్ణ, కొత్తకోట సీఐ, రాంబాబు, ఆత్మకూరు సీఐ, శివకుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు శ్రీనివాస్ మరియు జిల్లా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

### : కర్నూలు జిల్లా మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్. మే 16న. జన్మదినశుభ సందర్బంగా కాబోయేనూతన వధూవరులకు బంగారం తాళిబొట్టు మరియు పట్టు వస్త్రాలు పంపిణీ చేశారు.



కౌతాళం మండల (భారత్ రిపోర్టర్):మాజీ రాజ్యసభ సభ్యులు టిజి వెంకటేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని, మే 16న తేదీన వివాహం చేసుకుంటున్న నూతన జంటలకు ఈరోజు టీజీ స్వగృహంలో పట్టు వస్త్రాలు, కాళమెట్టెలు, బంగారు తాళిబొట్టు పంపిణీ చేశారు. హిందూ, ముస్లిం, క్రైస్తవ సంప్రదాయాల ప్రకారం 75 జంటలు మే 16న వివాహంతో ఒక్కటి కానున్నారు. వీరందరికీ మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ సతీమణి రాజ్యలక్ష్మి, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ సతీమణి శిల్పా భరత్, మౌర్య ఈ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులకు పట్టి వస్త్రాలను పంపిణీ చేశారు. ప్రతి ఏడాది లాగే ఈసారి కూడా మే 16న ఒక్కటయ్యేజంటలు వారికి తమ కుటుంబం నుంచి సహాయ సహకారాలు ఉంటాయని వారు తెలిపారు. ఈసారి వివాహం చేసుకున్న వారికి ఒక్కొక్క జంటకి తాళిబొట్టు, పట్టు వస్త్రాలతో పాటు 80 వేల రూపాయల నగదును కూడా అందజేస్తున్నారు. భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమం ఇలాగే కొనసాగుతుందని..టీజీ కుటుంబ సభ్యులు తెలిపారు.

Postal Licenced No: HDP/010/2024-2026
భారత్
RNI.APTEL/2023/88573
BHARATH REPORTER

సంపాదకీయం

# పిఒకె మనకు దక్కుతుందా?

## (విశ్లేషణ)

పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను తిరిగి సాధించుకోవాలన్న పట్టుదలతో భారత ప్రభుత్వం ఉంటోంది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను (%ఝెంష్ట్రఎఅతీ ర్శీతీఎ% ) అప్పగించడం మినహా మరో విషయం లేదని, అంతకు మించి మాట్లాడేది లేదని స్పష్టం చేసింది. కశ్మీర్ సమస్య పరిష్కారానికి మధ్యవర్తిత్వం వహిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చొరవ చూపించినా దానికి భారత్ ఒప్పుకోవడం లేదు. ఇందులో ఎవరి మధ్యవర్తిత్వాన్ని కోరుకోవడం లేదని కరాఖండీగా చెప్పింది. చారిత్రాత్మకంగా ఒకప్పుడు కశ్మీర్ రాచరిక రాష్ట్రంలో భాగమైన పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పిఒకె)ను **1947**లో పాకిస్థాన్ చట్టవిరుద్ధంగా ఆక్రమించింది. **1947**లో భారతదేశం స్వాతంత్ర్యం పొందినప్పుడు భారతదేశంలో లేదా పాకిస్థాన్‌లో చేరడం లేదా స్వతంత్రంగా ఉండటం అనే ఎంపికకు పాక్ ఆక్రమిత కశ్మీర్‌కు బ్రిటిష్ వారు అవకాశం కల్పించారు. ఆ సమయంలో జమ్మూకశ్మీర్ పాలకుడు మహారాజు హరిసింగ్ స్వతంత్ర రాజ్యంగా ఉండాలనే హోదాను ఎంచుకున్నారు. అయితే **1947**లో పూంచ్‌లో హరిసింగ్ ఆ ప్రాంత రైతులపై విధించిన శిక్షాత్మక పన్నుల కారణంగా తిరుగుబాటు తలెత్తింది. అదే సంవత్సరం అక్టోబర్‌లో వాయువ్య సరిహద్దు ప్రావిన్స్‌కు చెందిన వేలాది మంది పష్టున్ గిరిజనులు మహారాజా పాలన నుంచి జమ్మూకశ్మీర్‌కు విముక్తి కల్పించాలన్న లక్ష్యంతో పాకిస్తాన్ సైన్యం మద్దతుతో పోరాటం సాగించారు. పరిస్థితిని అదుపు చేయడంలో మహారాజా హరిసింగ్ సైన్యం విఫలమైంది. ఫలితంగా తిరుగుబాటుదారులు పూంచ్ జిల్లాలో ఎక్కువ భాగాన్ని తమ అధీనంలోకి తెచ్చుకున్నారు. ముజఫరాబాద్, బారాముల్లాలను స్వాధీనం చేసుకోవడంలో విజయం సాధించారు. ఇక చేసేదిలేక భారత ప్రభుత్వ సహాయాన్ని మహారాజా కోరారు. దానికి భారత ప్రభుత్వం ఒక షరతు విధించింది. భారతదేశంలో జమ్మూకశ్మీర్ విలీనం ఒప్పందానికి అంగీకరిస్తూ సంతకం చేయాలని సూచించింది. దాంతో మహారాజు హరిసింగ్ అంగీకరించారు. జమ్మూకశ్మీర్ రక్షణ, విదేశాంగ వ్యవహారాలు, కమ్యూనికేషన్ నియంత్రణను భారత ప్రభుత్వానికి అప్పగించారు. దీంతో భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధం సంభవించింది. ఫలితంగా రెండు ప్రాంతాలపై స్థిరనియంత్రణ లభించింది. పాకిస్తాన్ మద్దతుగల తిరుగుబాటుదారుల ప్రభావంలో ఉన్న ప్రాంతం పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్‌గా ఇప్పుడు పిలవబడుతున్నది. పేరుకే స్వయం పరిపాలనా ప్రాంతంగా ఉన్న ఈ ప్రాంతాన్ని పాకిస్తాన్ పరిపాలిస్తోంది. పాకిస్తాన్ ఈ ప్రాంతాన్ని ఆజాద్ కశ్మీర్‌గా వ్యవహరిస్తోంది. దీనికి సరిహద్దులుగా ఉత్తరాన గిల్గిట్ బల్టిస్థాన్ (గిల్గిట్ బల్టిస్థాన్ ఆజాద్ కశ్మీర్‌లో భాగం కాదు). దక్షిణాన పాకిస్తాన్ పంజాబ్, పశ్చిమాన ఖైబర్ పఖ్తూన్‌క్వాలు ఉన్నాయి. తూర్పు వైపున జమ్మూకశ్మీర్ ఉంది. ఈ రెండింటి మధ్య నియంత్రణ రేఖ (ఎల్ఒసి) ఉంది. ఇది భారత, పాకిస్తాన్ మధ్య వాస్తవ సరిహద్దుగా పనిచేస్తుంది. భౌగోళికంగా ఈ భూభాగం మొత్తం వైశాల్యం **13,297** కి.మీ (**5134** చదరపు మైళు ). ముజఫరాబాద్ నగరం దీని రాజధాని. **2017** జాతీయ జనాభా లెక్కల ప్రకారం మొత్తం జనాభా **40,45,366**. దాదాపు జనాభా అంతా ముస్లింలే. పిఒకెలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఉంది. అధ్యక్షుడు రాజ్యాంగబద్ధమైన దేశాధినేత కాగా, ప్రధాన మంత్రి, మంత్రుల మండలి మద్దతుతో కార్యానిర్వాహకత్వం వహిస్తారు. ఏకసభ లెజిస్లేటివ్ అసెంబ్లీ ప్రధాన మంత్రి, రాష్ట్రపతి ఇద్దరినీ ఎన్నుకుంటుంది. స్వంత సుప్రీం కోర్టు, హైకోర్టు ఉన్నాయి. అయితే పాకిస్తాన్ ప్రభుత్వ కశ్మీర్ గిల్గిత్ బాల్టిస్థాన్ వ్యవహారాల మంత్రిత్వశాఖ, పాకిస్థాన్ ప్రభుత్వానికి, పిఒకె ప్రభుత్వానికి మధ్య అనుసంధానంగా పనిచేస్తుంది. అయితే దీనికి పాకిస్తాన్ పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం లేదు. పిఒకెలోని ఉత్తరభూభాగం తరచుగా తీవ్ర భూప్రకంపనాలకు గురవుతుంది. **2005**లో సంభవించిన భారీ భూకంపం వల్ల లక్షమంది మృతి చెందగా, మరో **30** లక్షల మంది నిరాశ్రయులయ్యారు. దీనివల్ల ఈ ప్రాంతం మౌలిక సదుపాయాలు, ఆర్థిక వ్యవస్థ విధ్వంసమయ్యాయి. వ్యవసాయం, పర్యాటకం, సేవలు పైనే ఈ ప్రాంతం ఆర్థిక వ్యవస్థ ఆధారపడి ఉంది. ఒకవంక పాకిస్తాన్, మరోవంక విదేశీ సాయాలతోనే పిఒకె మనుగడ సాగిస్తోంది. దాదాపు **87%** పిఒకె కుటుంబాలకు వ్యవసాయ భూములు ఉన్నాయి. పిఒకెలో ద్రవ్యోల్బణ ఒత్తిడి ఎక్కువగానే ఉంది. దీనికి వ్యతిరేకంగా ఆందోళనలు తలెత్తుతున్నాయి. పాకిస్తాన్ ప్రభుత్వ ఉదారవాద విధానాలు, నిరుద్యోగం, అధిక వలసలు ఇవన్నీ తీవ్ర సమస్యలుగా వెంటాడుతున్నాయి. నిరుద్యోగ రేటు **33%** వరకు ఉంది. ఉపాధి కోసం యువత గల్ఫ్‌దేశాలకు వలసపోతున్నారు.గత కొన్ని రోజులుగా పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు ఆందోళనలు సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను భారత్‌లో విలీనం చేయాలన్న డిమాండ్ పెరుగుతోంది.అసలే ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండటం, పిఒకెలో ఉన్న వనరులను స్థానిక ప్రజలకు కాకుండా పాక్‌లోని ఇతర ప్రాంతాలకు ప్రభుత్వం తరలించుకుపోతుండడంతో స్థానికుల్లో తీవ్ర అసంతృప్తి పెరుగుతోంది. ఇక్కడి జలవిద్యుత్‌ను పాకిస్థాన్‌లోని ఇతర ప్రాంతాలు, నగరాలకు సరఫరా కోసం తరలిస్తున్నారని స్థానికులు ధ్వజమెత్తుతున్నారు. హక్కుల కోసం ప్రజలు వీధికెక్కుతున్నారు. ఈ పరిణామాలన్నీ పిఒకెపై పాకిస్థాన్ ప్రభుత్వ పట్టుకోల్పోడానికి దోహదం చేస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఇవన్నీ గమనించి పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను తమ పాలన లోకి తెచ్చుకోవాలని భారత ప్రధాని మోడీ ఆకాంక్షిస్తున్నారు. అంతేకాదు చర్చల్లో ఇదే ప్రధాన అజెండాగా నిలుస్తోంది.

# కెనడా విదేశాంగ మంత్రిగా భారత బిడ్డ.. ఎవరామె ? ఏంటా స్టోరీ ?



కెనడాలో జరిగిన ఫెడరల్ ఎన్నికల్లో లిబరల్ పార్టీ మరోసారి ఘన విజయం సాధించి అధికారాన్ని దక్కించుకుంది. పార్టీ అధినేత మార్క్ కార్నీ మరోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ క్రమంలోనే మంత్రివర్గ పునర్నిర్మాణంలో భాగంగా అనితా ఆనంద్‌ను విదేశాంగ మంత్రిగా నియమించారు. అయితే ఆమె భారత సంతతికి చెందిన వ్యక్తి కావడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. ఈ అరుదైన ఘనత రెండోసారి కూడా సాధించడం పట్ల ఆమెను అభినందిస్తున్నారు. కేంద్ర మంత్రి ఎస్. జైశంకర్ సహా పలువురు భారతీయ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా విషెస్ తెలియజేశారు. దీంతో అనితా ఆనంద్ గురించి మన వాళ్లంతా తెగ వెతికేస్తున్నారు.

**ఎవరు ఈ అనితా ఆనంద్..?**

1967 మే 20న నోవాస్కోటియా లోని కెంట్‌విల్లేలో జన్మించారు అనితా ఆనంద్. ఆమె తమిళ, పంజాబీ మూలాల కలిగిన కుటుంబానికి చెందినవారు. తల్లి సరోజ్ దౌలత్‌రామ్ అనస్తీషియాలజిస్ట్ కాగా, తండ్రి సుందరం వివేక్ జనరల్ సర్జన్. ముగ్గురు సోదరీమణుల్లో పెద్దదైన అనితకు గీత, సోనియా అనే ఇద్దరు చెల్లెల్లు ఉన్నారు.

**విద్యాభ్యాసం..**

1985లో ఒంటారియోకి వెళ్లిన అనిత.. రాజకీయ శాస్త్రంలో డిగ్రీ సాధించారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ నుంచి న్యాయ శాస్త్రంలో ఆనర్స్ డిగ్రీ, ఆ తర్వాత డల్హౌసీ, టొరంటో యూనివర్సిటీల నుంచి న్యాయశాస్త్రంలో బాచిలర్స్, మాస్టర్స్ పూర్తిచేశారు. లాయర్‌గా ఎన్నో సంవత్సరాలు పనిచేశారు.

**వివాహం..**

1995లో జాన్ నోల్టన్ అనే న్యాయవాదిని అనితా ఆనంద్ వివాహం చేసుకున్నారు. వారికి నలుగురు పిల్లలు ఉన్నారు. ప్రస్తుతం ఆమె కుటుంబంతో కలిసి ఓక్‌విల్లేలో నివసిస్తున్నారు.

పొలిటికల్ ఎంట్రీ..

అనితా ఆనంద్ రాజకీయంగా ఇప్పటికే విశేష అనుభవం పొందారు. 2019లో కెనడా ఫెడరల్ క్యాబినెట్‌లో పనిచేసిన మొదటి హిందూ మహిళగా సైతం గుర్తింపు పొందారు. 2019 నుంచి 2021 వరకు పబ్లిక్ సర్వీసెస్, ప్రొక్యూర్‌మెంట్ మినిస్టర్‌గా పనిచేశారు. అంతే కాకుండా ఆమె కెనడా రక్షణ మంత్రిగా ఉన్న సమయంలో ఉక్రెయిన్‌కు ఆర్థిక ప్యాకేజీని ప్రకటించారు. సాయుధ దళాల్లో లైంగిక వేధింపుల్ని అరికట్టి కొత్త సంస్కరణలు తీసుకొచ్చినందుకుగానూ పలు పురస్కారాలు అందుకున్నారు.

ఇక ఇప్పుడు విదేశాంగ శాఖ మంత్రిగా నియమితులయ్యారు. అంతకు ముందు ఆ స్థానంలో మెలానీ జోలీ బాధ్యతలు స్వీకరించారు. అలానే అనితా అనంద్ గతంలో రక్షణ మంత్రిగానే కాకుండా పలు కీలక మంత్రిత్వ శాఖలను కూడా నిర్వహించారు.

భగవద్గీతపై ప్రమాణం..

మరోవైపు ప్రమాణ స్వీకారం సందర్భంగా అనితా ఆనంద్ భగవద్గీతపై చేయి ఉంచి ప్రమాణం చేశారు. గతంలో సైతం ఆమె ఇలానే వ్యవహరించి ప్రశంసలు అందుకున్నారు. అంతే కాకుండా ఎక్స్ వేదికగా.. కెనడా విదేశాంగ మంత్రిగా నియమించబడటం గౌరవంగా భావిస్తున్నానని రాసుకొచ్చారు. ప్రధాన మంత్రి మార్క్ కార్నీ నేతృత్వంలో కెనడియన్లకు సురక్షితమైన ప్రపంచాన్ని నిర్మించేందుకు కృషి చేస్తామని రాసుకొచ్చారు.

# ఆపరేషన్ సింధూర్ కు బ్రేక్ వెనుక షాకింగ్ రీజన్ ? చేతులెత్తేసిన ట్రంప్ ?




పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్ పీచమణిచేందుకు భారత్ ఆపరేషన్ సింధూర్ చేపట్టింది. తొలుత ఉగ్రశిబిరాల నుంచి మొదలుపెట్టిన ఈ ఆపరేషన్ ఆ తర్వాత పాకిస్తాన్ లోని ఎయిర్ బేస్ లు, మిలిటరీ స్థావరాల వరకూ వెళ్లిపోయింది. ఈ క్రమంలోనే లాహెూర్ లోని ఆయుధ రక్షణ వ్యవస్థల్ని సైతం భారత ఆర్మీ కుప్పకూల్చింది. అయితే ఇదంతా ఉధృతంగా సాగుతున్న సమయంలో హఠాత్తుగా భారత్-పాకిస్తాన్ ల తరపున అమెరికా అధ్యక్షుడు కాల్పుల విరమణ ప్రకటన చేశారు. దీనిపై భారత్ లో సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. పాకిస్తాన్ పై ఆపరేషన్ సింధూర్ జోరుగా సాగుతున్న సమయంలో అమెరికా మాట విని భారత్ కాల్పుల విరమణ ప్రకటించడం దేశంలో మెజార్టీ జనానికి నచ్చలేదు. ఓవైపు పాకిస్తాన్ గుండెలపై కొట్టామని, తమ మహిళల సింధూరాలు చెరిపేస్తే ఆపరేషన్ సింధూర్ తో ఉగ్రశిబిరాలనే చెరిపేశామని ప్రధాని మోడీ వెల్లడించారు. అయితే కాల్పుల విరమణను మాత్రం ఆయన సమర్థించుకోలేకపోయారు. ఓవైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తానే యుద్ధం ఆపానని పదే పదే చెప్పుకుంటున్నా ప్రధాని మోడీ మాత్రం ఈ విషయాన్ని అస్సలు ప్రస్తావించడం లేదు. అయితే ఆపరేషన్ సింధూర్ ను అర్ధాంతరంగా ఆపేయడం వెనుక పలు సంచలన కారణాలు ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ఉధృతంగా సాగుతున్న తరుణంలో పాకిస్తాన్ లోని అణు స్థావరమైన కిరానా హిల్స్ కు సమీపంలోనే ఉన్న సర్గోదా ఎయిర్ బేస్ పైనా మిస్సైళ్ల దాడి చేసింది. వాస్తవానికి ఇది కిరానా హిల్స్ కు సమీపంలోనే ఉంది.



కిరానా హిల్స్ నుంచి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న ముషాఫ్ ఎయిర్ కాంప్లెక్స్ వరకూ భూగర్భ సొరంగాలు ఉన్నట్లు సమాచారం. వీటికి సమీపంలోనే ఉన్న సర్గోదా ఎయిర్ బేస్ పై మిస్సైళ్లు పక్కనే ఉన్న సొరంగంలో ఉన్న అణు వార్ హెడ్లను తాకినట్లు తెలుస్తోంది. ఇలా భారత మిస్సైళ్లు సర్గోదా ఎయిర్ బేస్ ను టార్గెట్ చేసే ప్రయత్నంలో కిరానా హిల్స్ కూ ముషాఫ్ కాంప్లెక్స్ కూ మధ్య ఉన్న భూగర్భ సొరంగాలపై పడి అందులో ఉన్న అణు వార్ హెడ్లను తాకడంతో రేడియేషన్ లీక్ అయినట్లు తెలుస్తోంది. ఇదే భారత్ తన ఆపరేషన్ సింధూర్ కు బ్రేక్ ఇచ్చేందుకు కారణమైనట్లు సమాచారం. అణు ధార్మికత కారణంగా రేడియేషన్ లీక్ అవుతూ పోతే ఆ తర్వాత ఊహించని ఉపద్రవం తప్పదు. అయితే దీన్ని సరిదిద్దాలంటే భారత్ దాడులు ఆపక తప్పదు. ఈ విషయాన్ని ట్రంప్ కు చెప్పిన భారత ప్రధాని మోడీని కాల్పుల విరమణ దిశగా ఒప్పించినట్లు తెలుస్తోంది. మరోవైపు భారత్ పాకిస్తాన్ లోని కిరానా హిల్స్ లో ఉన్న అణు ప్లాంట్ పై దాడి చేసినట్లు అంతర్జాతీయంగా ప్రచారం జరుగుతోంది. దీన్ని భారత ఎయిర్ ఫోర్స్ ఇప్పటికే ఖండించింది. తాము కిరానా హిల్స్ ను టార్గెట్ చేయలేదని తేల్చిచెప్పేసింది. అయితే దీనికి తగ్గర్లో ఉన్న సర్గోదా ఎయిర్ బేస్ పై దాడి చేసే ప్రయత్నంలో జరిగిన అణు రేడియేషన్ లీకేజీ వల్లే భారత్ కాల్పుల విరమణకు అంగీకరించాల్సి వచ్చినట్లు తెలుస్తోంది. అంతే కానీ ట్రంప్ చెబుతున్నట్లు వాణిజ్యం బూచి చూపి భారత్ ను అమెరికా దారికి తెచ్చుకుందన్న వాదన తప్పని అర్థమవుతోంది.

# గోదావరి నది కాలుష్యం:ప్రాణాలకు ప్రమాదం- జీవనదికి పెరిగిన ముప్పు..!!



:భారతదేశంలో రెండో అతిపెద్ద నది,దక్షిణ భారతదేశంలోని ప్రధాన రాష్ట్రాలకు జీవనాడి అయిన గోదావరి నది కాలుష్యం బారిన పడుతోంది.ఈ ప్రభావం తెలంగాణలో ఎక్కువగా కనిపిస్తోంది.ఇటీవల ఇండియన్ ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్ ,సంయుక్తంగా నిర్వహించిన ఒక అధ్యయనం పారిశ్రామిక వ్యర్థాలు, మురుగు నీరు నదిలోకి చేరి జలచరాల జీవనానికి మరియు మానవ ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పు కలిగిస్తున్న కొన్ని ప్రాంతాలను గుర్తించింది.

తెలంగాణలో ఆందోళనకర స్థాయికి కాలుష్యం

తెలంగాణలోని గోదావరి తీర ప్రాంతాల్లో కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరింది. ముఖ్యంగా ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్,ఖమ్మం జిల్లాల్లో ఈ ప్రభావం అధికంగా ఉంది. ఈ ప్రాంతాల్లోని కర్మాగారాలు, ప్రభుత్వ రంగ సంస్థలు శుద్ధి చేయని వ్యర్థాలను నేరుగా నదిలోకి విడుదల చేస్తున్నాయి.ఇది బయోకెమికల్ ఆక్సిజన్ డిమాండ్ (%దీూణ%) స్థాయిలను పెంచుతోంది. భద్రాచలంలో ఈ కాలుష్య సమస్య స్పష్టంగా కనిపిస్తోంది.ఇక్కడ రసాయన మరియు మురుగునీటి కాలుష్యం కారణంగా నది నీరు తరచుగా నల్లగా మారి దుర్వాసన వస్తోంది.పట్టణీకరణ మరియు నదీతీరాలను ఆక్రమించడం కూడా కాలుష్యానికి కారణమవుతున్నాయి.నది పరీవాహక ప్రాంతమంతా అటవీ నిర్మూలన జరగడం కూడా దీనికి తోడైంది. దీని ప్రధాన ఉపనదులైన ప్రాణహిత, ఇంద్రావతి పరిస్థితి కూడా ఇలాగే ఉంది. భారీగా పేరుకుపోయిన పూడిక మరియు నీటి నాణ్యత తగ్గడం జీవనాన్ని ప్రభావితం చేస్తున్నాయి. నదిపై ఆధారపడి జీవిస్తున్న అనేక గ్రామాల ప్రజలు చర్మ సంబంధిత వ్యాధులు, జీర్ణకోశ సమస్యలు వంటి ఆరోగ్య సమస్యలు పెరిగాయని చెబుతున్నారు.కాలుష్య నిబంధనలను ఉల్లంఘిస్తున్న పరిశ్రమలపై చర్యలు తీసుకోవడంలో యంత్రాంగం పటిష్టంగా లేకపోవడంతో అవి యథేచ్ఛగా వ్యవహరిస్తున్నాయి. పదేపదే హెచ్చరికలు చేసినప్పటికీ, అవి చట్టవిరుద్ధంగా వ్యర్థాలను నదిలోకి విడుదల చేయడం సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది.

మహారాష్ట్రలో సేంద్రీయ వ్యర్థాలు, భారీ లోహాల కాలుష్యం

నది ఎగువ భాగంలో ఉన్న మహారాష్ట్రలో, నాసిక్ నుండి పైఠాన్ వరకు సుమారు 300 కిలోమీటర్ల మేర ఇటీవల జరిగిన అంచనాలలో అత్యధిక స్థాయి సేంద్రీయ కాలుష్యం నమోదైంది. ఈ మార్గంలో సేకరించిన నీటి నమూనాలు ప్రమాదకర స్థాయిలో బయోకెమికల్ ఆక్సిజన్ డిమాండ్ (%దీూణ%) స్థాయిలను కలిగి ఉన్నాయి. ఇది నీటిలోని ఆక్సిజన్ స్థాయిలను తీవ్రంగా తగ్గించి,జలచరాలకు ముప్పు కలిగిస్తోంది.వ్యవసాయ వ్యర్థాలు కూడా కాలుష్యానికి మరో ప్రధాన కారణం.నాసిక్,నాందేడ్ సమీపంలోని పొలాల నుండి ఎరువులు,పురుగుమందులు శుద్ధి చేయకుండా నేరుగా నదిలోకి ప్రవహిస్తున్నాయి.ఔరంగాబాద్, పైఠాన్‌లోని కొన్ని ప్రాంతాలలో భారీ లోహాల కాలుష్యం వెలుగు చూసింది.ఇక్కడ ఇనుము,జింక్,నికెల్,కాపర్ వంటి లోహాల స్థాయిలు తాగునీటి ప్రమాణాలకు మించి ఉన్నాయని గుర్తించారు. నాసిక్ నుండి పైఠాన్ వరకు 300 కిలోమీటర్ల మేర స్థాయిలు 6-36 వరకు ఉన్నాయి. ముఖ్యంగా మత్స్య సంపదపై తీవ్ర ప్రభావం పడుతోంది. భారీగా పేరుకుపోయిన వ్యర్థాల వల్ల చేపల దిగుబడి తగ్గి ఆదాయం పడిపోవడంతో మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు. దుర్వాసన వస్తున్న నీటి వల్ల నది సమీపంలోని పుణ్యక్షేత్రాలను సందర్శించే యాత్రికులు, పర్యాటకులు వెనుకంజ వేస్తున్నారని స్థానికులు వాపోతున్నారు.

ఆంధ్రప్రదేశ్ - అత్యంత కలుషితమైన ప్రాంతాల గుర్తింపు

ఆంధ్రప్రదేశ్‌లోనూ కాలుష్య సంక్షోభం తీవ్రంగా ఉంది.ముఖ్యంగా రాజమహేంద్రవరం నుండి ధవళేశ్వరం బ్యారేజ్ వరకు ఉన్న ప్రాంతం భారతదేశంలోనే అత్యంత కలుషితమైన నదీ భాగాలలో ఒకటిగా గుర్తించబడింది. ఆల్గే వృద్ధి, నీటి కలుపు మొక్కలు, శుద్ధి చేయని మురుగునీరు నది సహజ స్థితిని దారుణంగా మార్చేశాయి.నరసాపురంలో చట్టవిరుద్ధంగా మున్సిపల్ వ్యర్థాలను డంప్ చేస్తున్నారనే ఆరోపణలపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ విచారణ ప్రారంభించింది. ఇది కాలుష్య స్థాయిలను మరింత పెంచుతోంది. ఇదిలా ఉండగా, పోలవరం ప్రాజెక్ట్ వంటి పెద్ద ఎత్తున చేపట్టిన నిర్మాణ ప్రాజెక్టుల వల్ల నీరు నిలిచిపోతోంది. దీనివల్ల కాలుష్య కారకాలు కొట్టుకుపోకుండా అక్కడే పేరుకుపోతున్నాయి.గతంలో నేషనల్ రివర్ కన్జర్వేషన్ ప్లాన్ వంటి ప్రయత్నాలు చేసినప్పటికీ, నదీతీర రాష్ట్రాల మధ్య సమన్వయం లేకపోవడం,నిబంధనలను స్థిరంగా అమలు చేయకపోవడం వల్ల కాలుష్య స్థాయిలు అధికంగానే ఉన్నాయి.

**జల్ శక్తి చొరవ**

తెలంగాణ,మహారాష్ట్ర,ఆంధ్రప్రదేశ్‌లలో కాలుష్యాన్ని ఎదుర్కోవడానికి కఠినమైన నిబంధనలు, స్థిరమైన వ్యవసాయ పద్ధతులు, మెరుగైన మురుగునీటి శుద్ధి మౌలిక సదుపాయాలు అవసరమని పర్యావరణవేత్తలు నొక్కి చెబుతున్నారు. ఈ నేపథ్యంలో,జల్ శక్తి మంత్రిత్వ శాఖ గోదావరి నది కోసం దీర్ఘకాలిక నిర్వహణ వ్యూహాన్ని రూపొందించడానికి %చీజుజు=×% భాగస్వామ్యంతో మూడేళ్ల అధ్యయనాన్ని ప్రారంభించింది. నది పునరుజ్జీవనం కోసం ఒక సమగ్ర ప్రణాళికను రూపొందించడంపై ఈ అధ్యయనం దృష్టి సారిస్తోంది. 2025-2028 వరకు కొనసాగే ఈ అధ్యయనం ఇంకా ప్రారంభ దశలోనే ఉంది.

## కేబినెట్‌లో భారతీయ- కెనడియన్లకు కీలక శాఖలు



ఒట్టావా : కెనడా ప్రధాని మార్క్ కార్నీ తన క్యాబినెట్‌ను పునర్వ్యవస్థీకరించారు. కొత్త కేబినెట్‌లో భారతీయ -కెనడియన్లు అనితా ఆనంద్, మణీందర్ సిద్ధూలు కీలకమైన మంత్రిత్వ శాఖలను పొందారు. మంగళవారం ప్రకటించిన కొత్త కేబినెట్‌లో అనితా ఆనంద్ విదేశాంగ మంత్రిగా, సిద్ధు అంతర్జాతీయ వాణిజ్య మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికలకు ముందు అనితా ఆనంద్ ఆవిష్కరణలు, సైన్స్ మరియు పరిశ్రమల మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. గతంలో రక్షణ మంత్రి సహా పలు పదవులను నిర్వహించారు. ప్రస్తుతం పరిశ్రమల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మెలానీ జోలీ స్థానంలో ఆమె నియమితులయ్యారు. కెనడా విదేశాంగ మంత్రిగా నియమితులవడం తనకు గౌరవంగా ఉందని, కెనడియన్లకు సురక్షితమైన, న్యాయమైన దేశాన్ని అందించేందుకు ప్రధాని కార్నీ, తమ బృందంతో కలిసి పనిచేసేందుకు ఎదురుచూస్తున్నానని అనితా ఆనంద్ ఎక్స్‌లో పేర్కొన్నారు. అంతర్జాతీయ వాణిజ్యమంత్రిగా నియమితులవడం జీవితకాల పురస్కారంగా భావిస్తున్నానని ప్రమాణస్వీకారం అనంతరం సిద్ధు ఎక్స్‌లోపేర్కొన్నారు. వాణిజ్యాన్ని వైవిధ్యపరచడానికి, కొత్త ప్రపంచ మార్కెట్లను చేరుకోవడంలో కెనడియన్ వ్యాపారాలకు మద్దతు ఇవ్వడానికి, ఉపాధి కల్పనలో సహాయపడటానికి తనపై వుంచిన విశ్వాసానికి కృతజ్ఞుడినని పేర్కొన్నారు. ఏప్రిల్ చివరి వారంలో జరిగిన కెనడా ఎన్నికల్లో లిబరల్ పార్టీ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. కెనడా ప్రధానిగా మార్క్ కార్నీ బాధ్యతలు చేపట్టారు. రెండు వారాల తర్వాత ఆయన కేబినెట్ పునర్వ్యవస్థీకరణను ప్రకటించారు.

## భారత్-పాక్ కలిసి డిన్నర్ చేస్తే.. ఉద్రిక్తతలు తగ్గుతాయి: ట్రంప్



**న్యూఢిల్లీ,:** పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా.. భారత్ ఆపరేషన్ సిందూర్‌ను చెప్పట్టిన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్‌లో భాగంగా పాకిస్థాన్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలపై దాడి భారత్ దాడి చేసింది. ఈ నేపథ్యంలో భారత-పాకిస్థాన్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. పరస్పరం దాడులు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో రెండు ప్రభుత్వాలు కాల్పుల విరమణ ఒప్పందం చేసుకోవడంతో పరిస్థితులు కాస్త అదుపులోకి వచ్చాయి. కానీ, ఎప్పుడు ఏం జరుగుతుందో అని అంతా భయపడుతున్నారు. అయితే భారత్-పాక్‌ల మధ్య ఉద్రిక్తతలు తగ్గడానికి తానే కారణం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెబుతున్నారు. తాజాగా భారత్-పాకిస్థాన్ ల మధ్య నెలకొన్న పరిస్థితులు ప్రశాంతంగా మాట్లాడాలి అంటే.. ట్రంప్ ఓ సలహా ఇచ్చారు. భారత్-పాక్ దేశాల అగ్రనేతలు తను ఏర్పాటు చేసే డిన్నర్‌కు హాజరు కావాలని ట్రంప్ పేర్కొన్నారు. ఓ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భారత్, పాక్‌ల శాంతి చేకూరాలని కాల్పుల విరమణ ఒప్పందం జరిగేలా చేశామని అన్నారు. భారత్, పాక్ రెండు శక్తివంతమైన దేశాలు.. యుద్ధం ఆపితే వ్యాపారాలు చేసుకుందాం అని సలహా ఇచ్చామని తెలిపారు. రష్యా, ఉక్రెయిన్ మధ్య కూడా యుద్ధం ఆపడానికి చర్చలు జరుపుతున్నామని అన్నారు.

## రాష్ట్రపతితో ఆర్మీ ఉన్నతాధికారులు భేటీ



న్యూఢిల్లీ: రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ తోపాటు త్రివిధ దళాల అధిపతులు సమావేశమయ్యారు. బుధవారం రాష్ట్రపతి భవన్ లో ద్రౌపది ముర్మును కలిసి, పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ గురించి వివరించారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఆర్మీ ఉన్నతాధికారులతో ముర్ము సమావేశమైన ఫోటోలను రాష్ట్రపతి వర్గాలు సోషల్ మీడియాలో షేర్ చేశారు. "డిఫెన్స్ స్టాఫ్ చీఫ్ జనరల్ అనిల్ చౌహాన్, ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, ఎయిర్ స్టాఫ్ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ ఎ.పి. సింగ్, నావికాదళ చీఫ్ అడ్మిరల్ దినేష్ కె. త్రిపాఠి, రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి ఆపరేషన్ సిందూర్ గురించి వివరించారు. ఉగ్రవాదంపై భారత్ ప్రతిస్పందనను అద్భుతమైన విజయంగా మార్చిన సాయుధ దళాల శౌర్యం, అంకితభావాన్ని రాష్ట్రపతి ప్రశంసించారు" అని పేర్కొన్నారు.ు

## సోఫియా ఖురేషిపై వివాదాస్పద వ్యాఖ్యలు.. మంత్రికి చీవాట్లు



ఇండోర్: పాక్‌లోని ఉగ్రస్థావరాలపై భారత్ చేసిన ఆపరేషన్ సిందూర్ గురించి కర్నల్ సోఫియా ఖురేష వివరించిన విషయం తెలిసిందే. అయితే మధ్యప్రదేశ్ బిజెపి చెందిన మంత్రి సోఫియా గురించి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 'వాళ్లు (ఉగ్రవాదులు) మన సోదరీమణుల సిందూరాన్ని తుడిచివేస్తే.. వాళ్ల(ఉగ్రవాదుల) మతానికి చెందిన సోదరిని సైనిక విమానంలో పంపి మోదీజీ పాక్‌కి గుణపాఠం నేర్పించారు' అంటూ మధ్యప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి విజయ్ షా వ్యాఖ్యానించారు. దీంతో దీనిపై సర్వత్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. మంత్రిని వెంటనే సస్పెండ్ చేయాలి అంటూ.. కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా ఈ వ్యాఖ్యలను తప్పుబట్టారు. విజయ్ షా వ్యాఖ్యలు సిగ్గు చేటు అని ఆయన అన్నారు. దీంతో మధ్యప్రదేశ్ బిజెపి మంత్రిని పిలిచి చీవాట్లు పెట్టింది. అయితే దీనికి విజయ్ షా వివరణ ఇచ్చారు. ఉగ్రవాదుల చర్యలకు మనసు వికలమై.. అలా మాట్లాడానని అన్నారు. కులమతాలకు అతీతంగా సోషియా చేసిన సేవలకు సెల్యూట్ చేస్తున్నట్లు తెలిపారు. అంతేకానీ.. ఆమెను కించపరచాలనే ఆలోచన కలలో కూడా రాదని, తన మాటలు ఎవరినైనా నొప్పిస్తే.. పదిసార్లు క్షమాపణ చెప్తానని అన్నారు.

## గ్లోబల్ టైమ్స్, జిన్హువా ఎక్స్ ఖాతాలను నిలిపివేసిన భారత్




న్యూఢిల్లీ : నిరాధారమైన ఆరోపణలతో చైనా మీడియా సంస్థల ఎక్స్ ఖాతాలను భారత్ నిలిపివేసింది. చట్టపరమైన అభ్యర్థన మేరకు గ్లోబల్ టైమ్స్ మరియు జిన్హువా ఎక్స్ ఖాతాలు నిలిపివేయబడ్డాయని చైనా మీడియా బుధవారం పేర్కొంది. ఈ అంశంపై వివరణ కోరగా ఎలక్ట్రానిక్స్ మరియు ఐటి మంత్రిత్వ శాఖ స్పందించలేదు. గ్లోబల్ టైమ్స్, జిన్హువా న్యూస్ ఎక్స్ ఖాతాలను తెరిచినపుడు "ఖాతా నిలిపివేయబడింది" అనే మెసేజ్ స్క్రీన్‌పై కనిపిస్తోంది. దేశవ్యాప్తంగా 8,000కు పైగా ఖాతాలను నిలిపివేయాల్సిందిగా ఎక్స్ సంస్థకు 2025 మే 8న భారత ప్రభుత్వం ఉత్తర్వులు పంపిన సంగతి తెలిసిందే. అంతర్జాతీయ వార్తా సంస్థలు మరియు ప్రముఖ ఎక్స్ వినియోగదారుల ఖాతాలకు భారత్‌లో అనుమతిని నిరోధించాలనే డిమాండ్ ఈ ఉత్తర్వుల్లో ఉంది. మే 7న పాకిస్తాన్ సైన్యం భారత యుద్ధ విమానాన్ని కూల్చివేసిందని చైనా మీడియా సంస్థ గ్లోబల్ టైమ్స్ నివేదించిందని చైనాలోని భారత రాయబార కార్యాలయం ఆరోపించింది.

# తక్షణం పార్లమెంట్




ఏప్రిల్ 22న పహల్గాంలో అమాయకులైన టూరిస్టులపై ఉగ్రదాడి, తదనంతరం మే 7న భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌తో భారత పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తత తీవ్రమై యుద్ధ వాతావరణం ఏర్పడిన నేపథ్యంలో శనివారంనాడు ఇరు దేశాల డిజిఎంఓలు కాల్పుల విరమణ ప్రకటన చేయడం సానుకూల పరిణామం. అయితే, ఆ ప్రకటన సిరా ఆరకమునుపే సరిహద్దు ప్రాంతాల్లో పాక్ కాల్పులకు పాల్పడడం, భారత దళాలు వాటిని తిప్పికొట్టడం వంటి చర్యలతో ఉద్రిక్తత కొనసాగుతూనే వుందని స్పష్టమవుతోంది. సోమవారంనాడు ఇరు దేశాల డిజిఎంఓల మధ్య చర్చలు జరిగినా అవి చాలా ప్రాథమికమైనవే. ఇవి మరింత ముందుకుపోయి సరిహద్దులో సంపూర్ణ శాంతియుత పరిస్థితులు ఏర్పడాలన్నది ప్రజల ఆకాంక్ష. అయితే, అటు పాకిస్థాన్‌లో ముస్లిం ఛాందస శక్తులు చెప్పినట్టు ఆడే ప్రభుత్వం, ఇటు భారత్‌లో హిందుత్వ శక్తుల నేతృత్వంలోని సర్కారు వున్న నేపథ్యంలో ఆ ఆకాంక్ష ఎంతవరకు నెరవేరుతుందో మరి! ఏది ఏమైనప్పటికీ అది ఏ రూపంలో వున్నా ఉగ్రవాదాన్ని తుదముట్టించాల్సిందే! ఇరు దేశాలమధ్య కాల్పుల విరమణ ప్రకటన రావడానికి ముందే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఈ విషయాన్ని వెల్లడించడంతో కీలకమైన ద్వైపాక్షిక వివాదంలో అగ్ర రాజ్యం పెత్తనం బట్టబయలైంది. 'మధ్యవర్తిత్వం చేశాం. ఒక రాత్రంతా సుదీర్ఘ చర్చలు జరిపాం' అంటూ ట్రంప్ చేసిన ప్రకటనపై విమర్శలు వెల్లువెత్తుతుండగానే ఆదివారం మరో వివాదాస్పద పోస్టు చేశారు. తాజా పోస్టులో ఆయన కాశ్మీర్ సమస్య పరిష్కారం కోసం కృషిచేస్తానని పేర్కొనడం మరింత వివాదాస్పదంగా మారింది. ద్వైపాక్షిక అంశంలో అమెరికా జోక్యం అంతటా చర్చనీయాంశంగా మారింది. ఇంటా బయటా ఈ విషయమై విమర్శలు వెల్లువెత్తడంతో భారత ప్రభుత్వం నష్ట నివారణ చర్యలకు పూనుకున్నట్లు కనిపిస్తోంది. ఆదివారంనాడు సైనిక దళాల ప్రధానాధికారి (సిఒఎఎస్) సమీక్షించి, పాకిస్తాన్ ఒప్పంద ఉల్లంఘనలకు పాల్పడిన పక్షంలో తగిన చర్యలు తీసుకునేందుకు సైనిక కమాండర్లకు పూర్తి అధికారాలు అప్పగించారన్న ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో జరిగిన అత్యున్నతస్థాయి సమావేశంలో ప్రధాని మోడీ ఆపరేషన్ సిందూర్‌తో పాటు పిఒకే అంశాన్ని కూడా ప్రస్తావిస్తూ పలు కీలక వ్యాఖ్యలు చేశారని ప్రభుత్వ వర్గాలు మీడియాకు తెలిపాయి. ఆ వర్గాలు చెప్పిన సమాచారం ప్రకారం 'అటు నుండి తుపాకి గుళ్లు వస్తే.. ఇటు నుండి మిసైల్స్ ప్రయోగించాలి అని మోడీ చెప్పారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ అంశంపై మధ్యవర్తులు అవసరం లేదు' అని అన్నారనీ, ఆక్రమిత కాశ్మీర్‌ను భారత్‌కు అప్పగించడం మినహా పాకిస్తాన్‌కు మరో మార్గం లేదనీ ప్రధాని ఈ సమావేశంలో అన్నారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. 'ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగిసి పోలేదు. పాక్ దాడికి దిగితే, భారత్ ఎదురు దాడి చేస్తుంది.' అని ఆయన అన్నారని మీడియాకు వెల్లడించారు. సోమవారం రాత్రి జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలోనూ గంభీర వచనాలే! ఇన్ని మాటలు చెప్పిన ప్రధాని లేదా భారత విదేశాంగ శాఖ అమెరికా జోక్యం గురించి స్పష్టం చేయకపోవడం వాస్తవాలను దాచిపెట్టడం, తద్వారా ప్రజలను వంచించడమే అవుతుంది. ఇప్పటికైనా భారత ప్రభుత్వం ఈ విషయంలో జరిగిందేమిటో ముఖ్యంగా అమెరికా పాత్ర ఏమిటో నిజాలు వెల్లడించాలి. భారత్ పాక్ మధ్య ద్వైపాక్షిక అంశాలను ఇరు దేశాలే పరిష్కరించుకుంటాం తప్ప మూడోవారి జోక్యాన్ని అనుమతించబోమని ఎన్నో దశాబ్దాలుగా అనుసరిస్తున్న విధానానికి కట్టుబడి వ్యవహరిస్తామని దేశ ప్రజలకు హామీనివ్వడం అవసరం. ఈనాడున్న విపత్కర పరిస్తితులపై దేశ ప్రజలందరికీ ఉమ్మడి అభిప్రాయం ఏర్పడడం అవసరం. అందుకు ప్రజాస్వామ్యంలో అత్యున్నత వేదిక పార్లమెంటు కనుక కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంటు అత్యవసర సమావేశం నిర్వహించాలి. అన్ని విషయాలూ సమగ్రంగా చర్చించాలి. జమ్ము కాశ్మీర్‌తో సహా దేశ ప్రజలంతా ఉగ్రవాదాన్ని ఏకోన్ముఖంగా వ్యతిరేకించిన నేపథ్యంలో ఆ ఐక్యతను మరింత పెంపొందించే విధంగా ప్రభుత్వం వ్యవహరించాలి తప్ప స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం చూడరాదన్నది ప్రజల ఆకాంక్ష.

# రిజర్వేషన్లపై కులగణన ప్రభావం



భారత దేశంలో బ్రిటిష్ పాలనా కాలం నుండే జనాభాను లెక్కించడం మొదలైంది. 1881లో మొదలైన జనగణన ప్రతి పదేళ్ళకోసారి లెక్కించడం జరుగుతున్నది. 1931 జనగణన వరకు కులాల వివరాల్ని కూడా సేకరించేవారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1951లో జరిగిన జనగణన నుండి షెడ్యూల్డు కులాలు, తెగల వారిని మినహాయించి మిగిలిన కులాల వివరాల్ని నమోదు చేయడం లేదు. 2021 లో జరగాల్సిన జనగణన కరోనా మహమ్మారి వల్ల జరగలేదు. వివిధ రాష్ట్రాలో అసెంబ్లీ ఎన్నికలు, తదనంతరం లోక్‌సభ ఎన్నికలు జరగడంతో జనాభా లెక్కలు వాయిదా పడుతూ వచ్చాయి. దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన కూడా చేయాలని కాంగ్రెస్ పార్టీతో సహా అన్ని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తూ వస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రం అనూహ్యంగా జనాభా లెక్కలతోపాటు కులగణన కూడా చేయనున్నట్లు ప్రకటించింది. జనాభా లెక్కలు అనే అంశం భారత రాజ్యాంగంలోని కేంద్ర జాబితాలో పేర్కొనబడిన అంశం కాబట్టి కేంద్రమే సమగ్రంగా జనగణన చేస్తామని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. భారత దేశమంటే భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక. వివిధ మతాలు, కులాలు, ప్రాంతాలు, భాషలు, సంస్కృతులు, ఆచార వ్యవహారాలు ఎన్ని ఉన్నా మనమంతా భారతీయులమనే భావన ఇక్కడి ప్రజల్లో బలంగా ఉంటుంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జరిగే ఎనిమిదో జనగణన ఇది. దీంట్లో కులాలవారీగా వివరాల్ని సేకరించడం ద్వారా దేశంలో ఉన్న 28 రాష్ట్రాలు, 8 కేంద్ర ప్రాంత పాలిత ప్రాంతాల్లో ఆయా సామాజిక వర్గాల్లోని కులాల జనాభాతోపాటు వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు, విద్య, ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో వారి వాటా కూడా తెలిసే అవకాశం ఉంటుంది.




దేశంలో జనాభాను ఒసి, బిసి, ఎస్‌సి, ఎస్‌టి సామాజిక వర్గాలుగా వర్గీకరించారు. అయితే ఒక్కో కులం, ఒక్కో రాష్ట్రంలో, ఒక్కో వర్గంలో ఉంటుంది. వివిధ రాష్ట్రాల్లో ఆయా కులాల సామాజిక, ఆర్థిక వెనకబాటు ఆధారంగా ఈ విధంగా వర్గీకరించబడ్డాయని చెప్పవచ్చు. ఒక రాష్ట్రంలో ఒక సామాజిక వర్గం ఒసి జాబితాలో ఉంటే మరో రాష్ట్రంలో బిసి జాబితాలో చేర్చబడింది. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో 1976 వరకు బిసి జాబితాలో ఉన్న కొన్ని కులాల్ని ఎస్‌టి జాబితాలోకి చేర్చడం జరిగింది. ఇప్పటికీ చాలా కులాలు తమను బిసి, ఎస్‌సి, ఎస్‌టిల జాబితాలో చేర్చాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్ని డిమాండ్ చేస్తున్నాయి. జనాభా లెక్కలతోపాటు కులాల వారీగా వివరాల్ని సమగ్రంగా సేకరించడం వల్ల దేశవ్యాప్తంగా ఏయే కులాలు సామాజిక, ఆర్థిక, రాజకీయ వెనకబాటుకు గురయ్యాయో తెలుసుకునే అవకాశం ఉంటుంది. దీని ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించే సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగే వీలుంటుంది. గత లోక్‌సభ ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా కులగణన జరపాలని పెద్ద ఎత్తున కాంగ్రెస్ ప్రచారం చేసింది. తాము అధికారంలోకి వస్తే రిజర్వేషన్ పరిమితిని తొలగిస్తామని కూడా చెప్తోంది. దేశవ్యాప్తంగా పౌరులందరికీ విద్య, ఉద్యోగావకాశాలతోపాటు, సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వాన్ని కల్పించడం రిజర్వేషన్ ముఖ్య ఉద్దేశంగా చెప్పవచ్చు. 2011 జనగణన ప్రకారం దేశంలో ఎస్‌సి సామాజిక వర్గజనాభా 16.6% అయితే వారికి 15% రిజర్వేషన్, ఎస్‌టి జనాభా 8.6% అయితే వారికి 7.5% రిజర్వేషన్ అమలవుతుంది. ఒబిసి జాబితాలో ఉన్న వారికి 27% రిజర్వేషన్ అమలు అవుతుంది. అయితే ఒబిసి జనాభా ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉంది. పేదరికానికి కులం, వర్గంతో సంబంధం లేదని 2019 లో కేంద్ర ప్రభుత్వం ఒసిల్లోని పేదల కోసం ఎస్‌సి, ఎస్‌టి, బిసి వర్గాల రిజర్వేషన్ ప్రయోజనాలకు నష్టం వాటిల్లకుండా 103 వ రాజ్యాంగ సవరణ ద్వారా ఇడబ్లుఎస్ చట్టం తీసుకువచ్చి 15(6), 16(6) ఆర్టికల్స్ ప్రకారం 10% రిజర్వేషన్‌ను కల్పించింది. దీంతో దేశంలోని ఒసి, బిసి, ఎస్‌సి, ఎస్‌టి వర్గాల్లో అర్హులైన ప్రతి వ్యక్తికి రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్ ఫలాలు దక్కేందుకు అవకాశం ఏర్పడింది.రిజర్వేషన్ అనే అంశం సమాజంలోని సామాజిక న్యాయం, సమానత్వం, చట్టపరమైన పరిమితుల మీద ఆధార పడి ఉంటుంది. ఈ అంశం పై భారత సుప్రీంకోర్టు 1992లో ఇందిరా సాహ్నీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో 50% పరిమితిని నిర్దేశించింది. తెలంగాణలో కాంగ్రెస్ 2023 ఎన్నికల్లో బిసిలకు కామారెడ్డి డిక్లరేషన్‌లో 42% రిజర్వేషన్ హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ వ్యాప్తంగా కులగణన నిర్వహించి రాష్ట్ర జనాభా 3.70 కోట్లని తెలిపింది. దేశంలో రిజర్వేషన్ పెంపు అంశం తెర మీదకు వచ్చినపుడు అందరికీ తమిళనాడులో అమలవుతున్న రిజర్వేషన్ విధానం గుర్తుకు వస్తుంది. కానీ అక్కడ ఈ అంశాన్ని రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్‌లో చేర్చడం వల్ల న్యాయ సమీక్షకు అతీతంగా మారింది. 2007లో వచ్చిన ఐ.ఆర్ కోయల్హో కేసులో సుప్రీం కోర్టు తీర్పు చెబుతూ 9 వ షెడ్యూల్‌లో చేర్చిన అంశాలు రాజ్యాంగ మౌలిక స్వరూపానికి విరుద్ధంగా ఉండరాదని, అవి న్యాయ సమీక్షకు అతీతం కావని పేర్కొంది. రిజర్వేషన్ పెంపు అంశం కేంద్ర పార్లమెంటు అధికార పరిధిలో రాజ్యాంగ సవరణతో ముడిపడి ఉంటుంది. దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కుల గణన కూడా నిర్వహించనున్నట్లు కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో ఈ ప్రభావం రిజర్వేషన్ల పై ఏ విధంగా ఉండబోతుందో అన్నదానికి కాలమే సమాధానం చెప్తుంది.

# వాణిజ్యమే ట్రంప్ కార్డ్!



సలహాదారులతోనూ చర్చలు జరిపినట్లు పేర్కొన్నారు. ఉద్రిక్తతలకు తెరదించని పక్షంలో ఇరు దేశాలతో వాణిజ్యం నిలిపేస్తానంటూ తాను తేల్చిచెప్పడంతోనే అవి దిగివచ్చాయని, వాణిజ్యాన్ని తాను వాడినట్లుగా ఇతరులెవరూ వాడలేదని ట్రంప్ చెప్పుకున్నారు. నిజమే, వియ్యానికైనా, కయ్యానికైనా వాణిజ్యమే ఆయనకు ట్రంప్ కార్డు. ఇప్పుడు అదే కార్డును ఉపయోగించి, భారత్- పాక్‌లతో వాణిజ్య సంబంధాలు బలోపేతం

మొత్తానికి భారత్- పాకిస్తాన్ ఘర్షణకు తెరదించిన ఘనతను అగ్రరాజ్యాధినేత డొనాల్డ్ ట్రంప్ తన ఖాతాలో వేసుకున్నారు. 'ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయి. ఇందుకు అమెరికా మధ్యవర్తిత్వం వహించింది. సరైన సమయంలో విజ్ఞతతో, తెలివిగా వ్యవహరించినందుకు రెండు దేశాలకూ ధన్యవాదాలు' అంటూ తన ట్రూత్ సోషల్‌లో ట్రంప్ చేసిన పోస్ట్ సభ్యదేశాలనే కాదు, మన దేశంలోని రాజకీయ పక్షాలను కూడా ఆశ్చర్యంలో ముంచెత్తింది. భారత్- పాకిస్తాన్ ఘర్షణలో తలదూర్చబోమంటూ కాల్పుల విరమణకు సరిగ్గా రెండు రోజుల ముందు అమెరికా ఉపాధ్యక్షుడు స్వయంగా చేసిన ప్రకటన ఏ గాలికి కొట్టుకుపోయిందో తెలియదు. ట్రంప్ ప్రకటన వెలువడిన కాసేపటికే అమెరికా విదేశాంగ మంత్రి సైతం తాము ఇరు దేశాల ప్రధానులతోను, జాతీయ భద్రతా

చేసుకోబోతున్నారు. స్వదేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఆయన సామ దాన భేద దండోపాయాలన్నీ ప్రయోగిస్తున్నారు. సుంకాల కొరడా ఝళిపించి, అనేక దేశాలను వాణిజ్య చర్చలకు రప్పించేలా చేయగలిగారు. రష్యాతో యుద్ధానికి కాలు దువ్విందంటూ ఉక్రెయిన్‌ను తప్పుబట్టి, ఇప్పటివరకూ అమెరికా అందిస్తున్న సహాయాన్ని నిలిపివేస్తామంటూ బెదిరించి, ఆ దేశంలో అరుదైన ఖనిజాల తవ్వకాన్ని గుత్తకు తీసుకున్నారు. కాల్పుల విరమణ తమకు అంగీకారమేనంటూ రష్యా- ఉక్రెయిన్ చేసిన తాజా ప్రకటన దరిమిలా, ఈ ఘనత కూడా ట్రంప్ ఖాతాలోనే పడటం ఖాయంగా కనిపిస్తోంది. అదే జరిగితే, రష్యాతోనూ ఆయన నేరుగా వాణిజ్య ఒప్పందాలకు ఎగబడతారనడంలో సందేహం లేదు. కొత్త బిచ్చగాడు పొద్దెరగడన్నట్లు అధికార పగ్గాలు చేపట్టిందే తడవు దేశదేశాలనూ బెదిరించి మరీ వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడం పనిగా పెట్టుకున్న ట్రంప్ మహాశయుడు చైనా కొమ్ములు మాత్రం వంచలేకపోయారు. దాంతో బతిమాలి, బుజ్జగించి బీజింగ్‌ను దారికి తెచ్చుకున్నట్లు తాజా పరిణామాలను బట్టి తెలుస్తోంది. పోటాపోటీగా విధించుకున్న సుంకాలను తగ్గించుకునేందుకు ఇరుదేశాల మధ్య స్విట్జర్లాండ్ వేదికగా అంగీకారం కుదరడానికి ట్రంప్ ఓ మెట్టు దిగిరావడమే కారణం. రేపోమాపో ఇరాన్‌తోనూ ఇదే విధంగా ఆయన వాణిజ్య ఒప్పందాలను ఖరారు చేసుకున్నా ఆశ్చర్యపోనక్కరలేదు. అణు ఒప్పందానికి తలొగ్గాలని, లేనిపక్షంలో ఏకాకిని చేసి, ఏ సహాయమూ అందకుండా చేస్తామంటూ ఆ దేశాన్ని దారికి తెచ్చుకునేందుకు అమెరికా కుయుక్తులు పన్నుతోంది. విచిత్రమేమంటే, ఈ ఘర్షణలో ట్రంప్ మహాశయుడు భారత్‌తో సమానంగా పాకిస్తాన్‌ను చూడటం. ఉగ్రవాదానికి పాకిస్తాన్ పాలుపోసి పెంచిందన్న నగ్నసత్యం ఆయనకు తెలియనిదేమీ కాదు. ట్విన్ టవర్స్‌పై దాడికి మూలకారకుడైన ఒసామా బిన్ లాడెన్‌కు ఆశ్రయమిచ్చి ఆదుకున్నది దాయాది దేశమే. పాకిస్తాన్‌లో శిక్షణ పొందిన ఉగ్రవాదులు ప్రపంచవ్యాప్తంగా విస్తరించి, తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారన్నది చేదు నిజం. పహల్గాంలో అమాయక ప్రజల ప్రాణాలు తీసింది కూడా పాక్ ఉగ్రవాదులే. ఇవన్నీ తెలిసినా ప్రస్తుత ఘర్షణలో భారత్‌కు ఎంత ప్రాధాన్యమిచ్చారో అంతే ప్రాధాన్యాన్ని పాకిస్తాన్‌కూ ఇవ్వడం వెనుక కారణాలు వేరు. క్రమక్రమంగా చైనా గుప్పిట్లోకి వెళ్లిపోతున్న దాయాది దేశాన్ని మళ్లీ తన అధీనంలోకి తెచ్చుకోవడం, వీలైతే అప్పులిచ్చి 'ఆదుకోవడం' ఆయన ప్రధాన వ్యూహంగా కనబడుతున్నది. భారత్ వద్దు వద్దంటున్నా పాకిస్తాన్‌కు అంతర్జాతీయ ద్రవ్యనిధి తాజాగా బిలియన్ డాలర్ల ఆర్థిక సహాయం చేయడం వెనుక అమెరికా హస్తం ఉందన్న వార్తలు కూడా వినవస్తున్నాయి. ఇది చాలదన్నట్లు కశ్మీర్ విషయంలోనూ మధ్యవర్తిత్వం నెరిపేందుకు ట్రంప్ ఉత్సాహపడుతున్నారు. ఇరుదేశాలకు చెందిన ఈ వివాదంలో ఇతరుల జోక్యం సహించేది లేదంటూ భారత్ పదేపదే తెగేసి చెబుతున్నా, పట్టించుకోకపోవడం ట్రంప్ తెంపరితనానికి నిదర్శనం. ఒకప్పటిలా పాకిస్తాన్‌తో అంటకాగాలని అగ్రరాజ్యం ఆశిస్తే, ఆసియాలో ప్రబల ఆర్థిక శక్తిగా చైనాకు పోటీగా ఎదుగుతున్న భారత్‌ను దూరం చేసుకున్నట్లే. అదే జరిగితే చైనాను దీటుగా ఎదుర్కొనేందుకు ఆసియాలో పాగా వేయాలన్న అమెరికా కల నెరవేరడం జరగని పని.

Editor,Printer,Publisher,Owner By:Kotlapalli Fouziya,Printed At by M/s Fouziya Publication,Door No:26-4-1273/3,Melapuram,Hindupur.Sri Sathya Sai district, Andrapradesh - 515201, bharathreporter@gmail.com,Cell: 9059679786 RNI No.APTEL/ 2023/88573.